

భారత దేశ రాజకీయాలలో సూపర్ స్టార్, తెలుగు జాతి గర్వించదగ్గ ఆణిముత్యం చంద్రబాబు. భారత దేశంలో ఆయనకు ఉన్న క్రేజ ఏ నాయకులకు లేదు. చంద్రబాబు ఒక వ్యక్తి కాదు సామూహిక శక్తి. ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు సమపాళ్లలో అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



మంగళవారం 21.04.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 364 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# డబుల్ ఇంజన్ సర్కార్... డబుల్ డెవలప్మెంట్



- అన్నదమ్ముల్లా కలిసుందాం... ఏపీ-తమిళనాడును అభివృద్ధి చేసుకుందాం
- థలి బహిరంగ సభలో ఏపీ సీఎం చంద్రబాబు
- థలి నుంచి తిరుపతికి బస్ వేస్తామని సీఎం హామీ
- ఎన్డీఏ అభ్యర్థి నాగేష్ కుమార్ కు ఓటేయాలని కోరిన ముఖ్యమంత్రి

**తమిళనాడు (జర్నలిస్ట్ ఫైల్) :** డబుల్ ఇంజన్ సర్కారుతో డబుల్ డెవలప్మెంట్ జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. తమిళనాడు కృష్ణగిరి జిల్లా థలి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొని ఎన్డీఏ అభ్యర్థి నాగేష్ కుమార్‌కు మద్దతుగా ఓట్లేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్డీఏ నేతలు థలి నుంచి తిరుపతికి బస్సు సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు...దీనికి సీఎం అంగీకారించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూపుతున్న ఆదరణ, అభిమానం తమిళనాడులోనూ కనిపించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తమిళనాడుకు వచ్చినా తన సొంత గడ్డపై ఉన్న భావన కలుగుతుందని అన్నారు. తమిళ సంస్కృతిపై ఎన్నో దాడులు జరిగినప్పటికీ ప్రాచీన వారసత్వాన్ని కాపాడుకున్న గొప్ప నేల తమిళనాడని కొనియాడారు. అనేక ప్రముఖులు, ఆధ్యాత్మిక క్షేత్రాలతో ప్రసిద్ధి చెందిన ఈ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందని చెప్పారు. తిరుపతికి తమిళ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని, భాష వేరైనా మనమంతా ద్రవిడులమనే భావనతో కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. నందమూరి తారక రామారావు సినీ జీవితం తమిళనాడులోనే ప్రారంభమైందని చంద్రబాబు గుర్తు చేశారు. అలాగే చెన్నైకి తెలుగు గంగ నీళ్లు అందించిన ఘనత కూడా ఎన్టీఆర్‌దేనని తెలిపారు. తాను తమిళనాడు-ఏపీ సరిహద్దులోని చిత్తూరు నుంచి వచ్చినవాడినని, ఈ రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా కలిసి పరస్పరం సహకరించుకుని అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని ఏపీ ముఖ్యమంత్రి అన్నారు.

**దేశానికి దిక్సూచిగా ప్రధాని మోదీ :** దేశానికి సమర్థ నాయకత్వం అందిస్తున్నది ప్రధాని నరేంద్ర మోదీనేనని కొనియాడిన చంద్రబాబు, సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనతో దేశ భవిష్యత్తును ప్రధాని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. భారత్‌ను ప్రపంచ పటంలో గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టిన నాయకుడు మోదీ అని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ముందుకు సాగుతున్న కేంద్ర ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ కల్పించే బిల్లును తీసుకువచ్చిందని, అయితే ఆ బిల్లును కాంగ్రెస్, డీఎంకే పార్టీలు వ్యతిరేకించాయని ఏపీ సీఎం విమర్శించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడంపై కాంగ్రెస్, డీఎంకేలకు వచ్చిన అభ్యంతరమేంటో ప్రజలకు చెప్పాలని - 2లో...



## మహిళలను ఓడించిన డీఎంకేను ఓడించండి

- ఇండి కూటమి నిర్వాకంతో దక్షిణాదికి తీరని నష్టం
- డీఎంకే పాలనలో తమిళనాడు అభివృద్ధి కుంటుపడింది
- డబులింజన్ సర్కార్‌తోనే తమిళనాడు అభివృద్ధి సాధ్యం
- నదుల అనుసంధానం జరిగితే తమిళనాడుకూ లబ్ధి
- జయలలిత పాలన కోసం ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలి
- ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లేయాలని కోయంబత్తూరు సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి పిలుపు
- రెండు రోజుల ఎన్నికల ప్రచారం నిమిత్తం తమిళనాడులో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- తన ప్రసంగంలో తమిళ పలుకులతో తమిళులను ఆకట్టుకున్న చంద్రబాబు

2లో

## ఏపీ ఉద్యోగ నియామకాల్లో కొత్త నిబంధనలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించి స్థానిక క్యాడర్ నిబంధనలను సవరించింది. గత ఏడాది జారీ చేసిన ఉత్తర్వుల్లో మార్పులు చేస్తూ తాజా ఆదేశాలను ఇచ్చింది. దీని ప్రకారం రాష్ట్రాన్ని ఆరు జోన్లు, మల్టీజోన్లుగా విభజించారు. నియామకాల్లో పారదర్శకత, స్థానికులకు ప్రాధాన్యత కల్పించే లక్ష్యంతో ఈ కొత్త క్యాడర్ వ్యవస్థను అమల్లోకి తెచ్చారు.

**స్థానిక అభ్యర్థులకే 95 శాతం ఉద్యోగాలు :** ఈ నూతన నిబంధనల ప్రకారం 95 శాతం ఉద్యోగాలను స్థానిక అభ్యర్థులకే కేటాయిస్తారు. మిగిలిన 5 శాతం పోస్టులు మాత్రమే ఓపెన్ కోటాలో మిగతా 2లో...

## ఉపాధి హామీ... రూ.1805 కోట్లు విడుదల



- కేంద్రానికి రాష్ట్ర బీజేపీ ధన్యవాదాలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో పని చేసిన వీబీ జీ రామ్ జీ ఉపాధి హామీ వేతనదారుల వేతన చెల్లింపుల కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ రూ. 1805 కోట్లను విడుదల చేసింది. ఈ నిధుల విడుదలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. విడుదలైన నిధులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్టు పీవీఎన్ మాధవ్ వెల్లడించారు. మిగతా 2లో...

## భారత్ - దక్షిణ కొరియా 'సమగ్ర' మైత్రి



**ఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) :** భౌగోళిక రాజకీయ అస్థిరతల దృష్ట్యా, పెరుగుతున్న వాణిజ్య అంతరాయాల నేపథ్యంలో భారత్- దక్షిణ కొరియాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇరు దేశాల మధ్య ఉన్న సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం చర్చలు ప్రారంభించడానికి అంగీకరించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్‌ల మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయాన్ని ప్రకటించాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం కలిసి పనిచేయాలని కూడా ఇరుపక్షాలు తీర్మానించాయి. మూడురోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్‌తో ప్రధాని మోదీ దిల్లీలో సమావేశమయ్యారు. సెమీ కండక్టర్ల తయారీ, రక్షణ రంగం, హరిత ఇంధనం, సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం వంటి అంశాలపై ఇరు దేశాధినేతలు చర్చలు జరిపారు.

భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలకు ప్రజాస్వామ్య విలువలే పునాదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన అనేవి ఇరు దేశాల డీఎన్ఏలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఇరు దేశాల చర్చల అనంతరం మీడియా సమావేశంలో మట్లాడిన ప్రధాని, భారత్-దక్షిణ కొరియా మైత్రి ప్రపంచానికి శాంతి, స్థిరత్వ సందేశాన్ని ఇస్తుందని మోదీ అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సమగ్ర వృద్ధి కోసం ఇరు దేశాలు ఒకే విధమైన దృక్పథాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. గత దశాబ్ద కాలంలో ఇరు దేశాల బంధం మరింత క్రియాశీలకంగా మారిందని వివరించారు. ప్రతి రంగంలోనూ కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటూ రెండు దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని మోదీ స్పష్టం చేశారు.

ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రస్తుతం అమల్లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని పునరుద్ధరించే అంశంపై భారత్-కొరియా చర్చలు జరిపినట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ తెలిపారు. కొరియా వాణిజ్య మంత్రి యో హాన్-కూతో జరిగిన సమావేశంలో ఈ ఒప్పందంపై చర్చించినట్లు వివరించారు. "భారత్-కొరియా (సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం) ఉన్నతీకరణ చర్చలను తిరిగి ప్రారంభం, పునరుద్ధరించే మార్గాలపై మాట్లాడం. మిగతా 2లో...

## అన్న వితరణకు వేదికగా

# అన్నక్యాంటీన్లు



- కడపుమంటతోనే అన్న క్యాంటీన్లు మూసేసిన గత ప్రభుత్వం
- అందరి ఆకలి తీరుద్దామని సీఎం చంద్రబాబు పిలుపు
- పుట్టినరోజున క్యాంటిన్‌లో స్వయంగా వడ్డించిన ముఖ్యమంత్రి దంపతులు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అన్నదానం అన్నిటికంటే పవిత్రమైందని, ఇందులో ఎవరికి తోచిన విధంగా వారు భాగస్వాములు కావొచ్చని తెలిపారు. తన పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి విజయవాడలోని పటమట అన్నక్యాంటీన్‌కు ఆయన సతీమణి భువనేశ్వరితో కలిసి వెళ్లారు. క్యాంటీన్‌కు అల్పాహారం నిమిత్తం వచ్చేవారికి స్వయంగా ఇరువురు వడ్డించారు. అనంతరం సీఎం చంద్రబాబు, భువనేశ్వరి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.... "అన్నవితరణకు శక్తి మేరకు ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు. అన్నదానంలో అందరూ భాగస్వాముల కావాలని పిలుపునిస్తున్నా. ఎవర్నీ బలవంతం చేయడం లేదు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో బాధపడకూడదు. ఆంధ్రప్రదేశ్ అంటేనే అన్నపూర్ణ... దేశానికి అన్నంపెట్టిన రాష్ట్రం మన ఏపీ. అన్న క్యాంటీన్లలో పేదల ఆనందం చూస్తే చాలా సంతృప్తిని ఇచ్చింది. పటమట అన్న క్యాంటీన్ చాలా పరిశుభ్రంగా ఉంది. పేదలు 3 పూటలా భోజనం చేసే అవకాశం క్యాంటీన్లలో లభిస్తోంది. మిగతా 2లో...

## డ్వాక్రా మహిళల రుణాల పరిమితి భారీగా పెంపు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** చిన్నతరహా వ్యాపారాలు చేయాలనుకునే డ్వాక్రా మహిళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా 'స్త్రీనిధి' ద్వారా అందించే రుణ పరిమితిని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఇస్తున్న రుణాలకు అదనంగా మరిన్ని నిధులు కేటాయించడం - 2లో...

## నైపుణ్య వికాసం రాష్ట్ర ప్రగతికి కీలకం

- నూతన జనాభా నిర్వహణ విధానంలో సమగ్ర కార్యాచరణ ప్రతిపాదన
- నైపుణ్యావసరాల గుర్తింపు, లభ్యతలో వ్యత్యాసాల నిర్మూలన లక్ష్యం
- 95 శాతం ప్రజలకు డిజిటల్ అక్షరాస్యత
- పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ
- అవకాశాలను వినియోగించుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో సంతానోత్పత్తి పెంపునకు ఆటంకంగా ఉన్న ఆర్థికపరమైన సమస్యల్ని పరిష్కరించే దిశగా అన్ని వర్గాల ప్రజల ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత నైపుణ్య వికాస ప్రణాళికను రూపొందించిందని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జనాభా స్థిరీకరణ లక్ష్యంగా రూపొందించిన నూతన విధానంలో ఈ నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను పొందుపరిచారని మంత్రి సోమవారంనాడు ఒక ప్రకటనలో వివరించారు. నేటి శతాబ్దపు ఆర్థిక అవసరాలకు అనుగుణంగా అన్ని వయసుల వారికి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

నూతన జనాభా నిర్వహణ విధానంలో భాగంగా ఆరోగ్యకర సమాజ నిర్మాణంతో పాటు ప్రజల ఆర్థిక సుస్థిరత కోసం అందరికీ నైపుణ్యాభివృద్ధి ఆవశ్యకతను గుర్తించి, ఆ మేరకు కార్యక్రమాల్ని చేపట్టడం జరుగుతుందని మంత్రి వివరించారు. మిగతా 2లో...

## కొండపల్లి బొమ్మలకు విశ్వవ్యాప్త గుర్తింపు తెస్తాం



**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగు సంస్కృతికి నిలువుటద్దం, శతాబ్దాల చరిత్ర గల కొండపల్లి బొమ్మల కళను విశ్వవ్యాప్తం చేస్తామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలో ఏప్రిల్ 18 నుండి 20 వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన "కొండపల్లి బొమ్మల పండుగ-2026" ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**కళాకారుల సృజనాత్మకత సాటిలేనిది: మంత్రి దుర్గేష్ :** ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, ప్రపంచ వారసత్వ దినోత్సవం (ఏప్రిల్ 18) సందర్భంగా ప్రారంభమైన ఈ వేడుకలు విజయవంతం కావడం సంతోషకరమన్నారు. "ప్రకృతి సిద్ధమైన రంగులు, అద్భుతమైన సృజనాత్మకతతో తయారయ్యే కొండపల్లి బొమ్మలు మన రాష్ట్రానికి ఒక బ్రాండ్ అంబాసిడర్ వంటివి. గడిచిన ఐదేళ్లలో కళలు, కళాకారులు నిర్లక్ష్యానికి గురయ్యారు. కానీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో పర్యాటక రంగానికి, కళలకు పూర్వవైభవం తెస్తున్నాం," అని పేర్కొన్నారు. అమరావతి ఆవకాయ ఫెస్టివల్, విజయవాడ ఉత్సవ్, విశాఖ, అనకాపల్లి ఉత్సవ్, గండికోట ఉత్సవ్ తదితర ఉత్సవాలతో ఏడాదంతా పర్యాటక శోభ ఉండేలా పర్యాటక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.

**భవిష్యత్ ప్రణాళికలు - ఎక్స్‌పీరియన్స్ సెంటర్ గా కొండపల్లి :** ప్రతి ఏటా ఏప్రిల్ 18 నుండి 20 వరకు కొండపల్లి బొమ్మల పండుగను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహిస్తామని వెల్లడించారు. కొండపల్లి సమీపంలోని పర్యాటక ప్రాంతాలను కలుపుతూ ఒక ప్రత్యేక 'టూరిజం సర్క్యూట్' ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పర్యాటకులు స్వయంగా బొమ్మల తయారీని చూసి ఆనందించేలా ఇక్కడ ఒక 'ఎక్స్‌పీరియన్స్ సెంటర్'ను అభివృద్ధి చేస్తామన్నారు. జీఐ ట్యాగ్ ద్వారా ఇప్పటికే గుర్తింపు పొందిన ఈ బొమ్మల తయారీదారులకు, శిల్పులకు ప్రభుత్వం తరపున మిగతా 2లో...

## తాడేపల్లి స్క్రిప్ట్ ప్రకారమే

# కడపలో వైసీపీ నేత హత్య

- హత్యా రాజకీయాలకు వైఎస్సార్‌సీపీ కేరాఫ్ అడ్రస్
- వివేకా హత్య నుంచి పెద్ద దస్తగిరి హత్య వరకు అంతా ఒకే ప్లాన్
- రాజకీయ ప్రయోజనాల కోసం సొంత పార్టీ శ్రేణులనే బలి చేస్తున్న జగన్ రెడ్డి
- నిత్యానంద రెడ్డికి అడ్డుగా ఉన్నాడనే నెపంతోనే పెద్ద దస్తగిరి దారుణ హత్య



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం కోసం, ఆస్తుల కోసం, డబ్బు కోసం ఎంతకైనా తెగించే ఒక 'విష సంస్కృతిని' వైఎస్ఆర్సిపి పార్టీ, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రంగా ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధి కోసం సొంత బాబాయినే గొడ్డలిపోటుతో హతమార్చిన చరిత్ర ఆ పార్టీదని, అదే బాటలో నేడు కార్యకర్తల ప్రాణాలను కూడా బలితీసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిగతా 3లో...

# మహిళలను ఓడించిన డీఎంకేను ఓడించండి

- ఇండి కూటమి నిర్వాకంతో దక్షిణాదికి తీరని నష్టం
- డీఎంకే పాలనలో తమిళనాడు అభివృద్ధి కుంటుపడింది
- డబులింజన్ సర్కార్‌తోనే తమిళనాడు అభివృద్ధి సాధ్యం
- నదుల అనుసంధానం జరిగితే తమిళనాడుకూ లబ్ధి
- జయలలిత పాలన కోసం ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలి
- ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లేయాలని కోయంబత్తూరు సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి పిలుపు
- రెండు రోజుల ఎన్నికల ప్రచారం నిమిత్తం తమిళనాడులో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- తన ప్రసంగంలో తమిళ పలుకులతో తమిళులను ఆకట్టుకున్న చంద్రబాబు




**తమిళనాడు (జర్నలిస్ట్ ఫైల్) :** మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీఎంకే వ్యతిరేకంగా ఓటేసి మహిళలకు తీరని అన్యాయం చేసిందని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసి మహిళలకు... డీలిమిటేషన్ బిల్లును అడ్డుకుని దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్, డీఎంకే సహా ఇండి కూటమి పార్టీలు పెద్ద ఎత్తున నష్టాన్ని కలిగించాయని ఏపీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం మంచి ఉద్దేశ్యంతో తెచ్చిన బిల్లులను అడ్డుకోవడం ద్వారా ఇండి కూటమి పార్టీలు చేసిన తప్పిదాన్ని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల అభ్యర్థుల తరపున రెండు రోజుల పాటు ప్రచారం చేసేందుకు ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం తమిళనాడు వెళ్లారు. అమరావతి నుంచి నేరుగా తమిళనాడులో కోయంబత్తూరుకు చేరుకున్నారు. అక్కడ ఓ ప్రైవేట్ హోటల్లో కోయంబత్తూర్ నగరంలోని వివిధ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలతో సీఎం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కోయంబత్తూరులోని వివిధ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న ఎన్డీఏ అభ్యర్థులు హాజర్యయారు. కోయంబత్తూరు నార్త్ నుంచి పోటీ చేస్తున్న వానతి శ్రీనివాసన్, కోయంబత్తూరు సౌత్ నుంచి పోటీ చేస్తున్న అమ్మన్ కే.అర్జున్, సింగనల్లూర్ నుంచి పోటీ చేస్తున్న కేఆర్ జయరామన్, కౌండంబాలాయం నుంచి పోటీ చేస్తున్న అరుణ్ కుమార్, సూలూర్ నుంచి పోటీ చేస్తున్న కందస్వామి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. తమిళనాడుతో ఏపీకి... ఎన్టీఆర్‌కు, తనకు ఉన్న అనుబంధాన్ని సమావేశంలో వివరించారు. ఎన్టీఆర్ హయాంలోనే తెలుగు గంగ ద్వారా చెన్నైకు నీరిచ్చామని... నదుల అనుసంధానం జరిగితే... గోదావరి నీళ్లను తమిళనాడుకు ఇవ్వవొచ్చని సీఎం చంద్రబాబు చెప్పారు. నదుల అనుసంధానానికి ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని... ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి జరుగుతోందని, పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లును అడ్డుకుని డీఎంకే సహా ఇండి కూటమి భాగస్వామ్య పక్షాలు తప్పు చేశాయన్నారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగేదని చెప్పారు. డీఎంకే సహా ఇండి కూటమి తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత మీడియా సమావేశంలోనూ వివిధ అంశాలపై స్పందించారు.

**మనమంతా ద్రవిడులం :** తమిళనాడు.. ఆంధ్రప్రదేశ్ వేర్వేరు రాష్ట్రాలు అయినా... మూలాలు ఒకటేనని... అందరిదీ ద్రవిడ సంస్కృతేనని సీఎం చంద్రబాబు అన్నారు. పాండ్యులు, చోళులు పాలించిన నేల తమిళనాడు... అత్యంత ప్రాచీన భాష తమిళం అని చెప్పారు. "తల్లి భాషను తమిళులు ప్రేమించినంతగా ఎవరూ ప్రేమించలేరు. కోయంబత్తూరు అత్యంత ప్రముఖ వాణిజ్య, పారిశ్రామిక కేంద్రం. క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే మనస్తత్వమే తమిళ సోదరుల విజయరహస్యం. ఏ రంగంలోనైనా తమిళ సోదరులు విజయం సాధిస్తారు. సుబ్రమణ్య భారతి, కణ్ణగి, తిరువళ్లవర్, సీవీ రామన్, అబ్దుల్ కలాం ఆజాద్ లాంటి ఎంతో మంది ప్రముఖులు ఈ గడ్డ నుంచే వచ్చారు. ఇక్కడ ఉన్నంత సుందరమైన పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఇంకెక్కడా లేవు. రామేశ్వరం, తంజావూరు, అరుణాచలం లాంటి దివ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తారు. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవడానికి కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీనే ఏర్పాటు చేశాం. తమిళనాడుతో తెలుగు వారికి మంచి సంబంధాలే కొనసాగుతున్నాయి. ఈ గడ్డపై నుంచే ఎన్టీఆర్ ఓ మహానాయకుడిగా ఎదిగారు. ఎన్టీఆర్ – ఎంజీఆర్ మధ్య మంచి స్నేహం ఉంది. నా వివాహం కూడా చెన్నైలోనే అయ్యింది"అని చంద్రబాబు అన్నారు.

**కీలక బిల్లులను అడ్డుకుని డీఎంకే తప్పు చేసింది :** "తమిళనాడుకు నీటిని తీసుకురావడానికి ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టును తీసుకువచ్చారు. నేను ప్రాతినిధ్యం వహించే కుప్పంలోనూ తమిళం మాట్లాడే వారే ఉన్నారు. జాతీయ రహదారులు అనుసంధానం అయినట్టే గంగ–కావేరి నదులు అనుసంధానం కావాలి. నీటి భద్రత వస్తే దేశానికి శ్రీరామ రక్ష అవుతుంది. ముందుగా రాష్ట్రాల్లో అంతర్గతంగా నదులు కలిపితే... దేశంలో ఇతర నదుల అనుసంధానం జరుగుతుంది. గోదావరి– కావేరీ నదులు అనుసంధానమైతే ఆ తర్వాత క్రమంగా మిగతా నీటీ వనరులు కలిసే అవకాశం ఉంటుంది. శ్రీలంకలోనూ తమిళులు కాంగ్రెస్ కారణంగా ఇబ్బందులు పడ్డారు. అన్నాడీఎంకే అంటే గుర్తు వచ్చేది జయలలితే. మళ్లీ గెలిచేది ఏఐఏడీఎంకే– బీజేపీ కూటమే. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు ఇవ్వాలని ప్రధాని మోదీ నిర్ణయించారు. కానీ డీఎంకే, టీఎంసీ, కాంగ్రెస్ లాంటి పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించాయి. మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవటం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని డీఎంకే మహిళలకు ద్రోహం చేసింది. మహిళల ప్రాతినిధ్యం కోసం అదనంగా సీట్లు పెంచే ప్రయత్నం జరిగింది. మహిళలకు సీట్లు పెరిగితే ఇండి కూటమికి ఎందుకు అడ్డుకుందోననేది ప్రజలంతా ఆలోచించాలి. మహిళా రిజర్వేషన్ బిల్లును ఎందుకు వ్యతిరేకించిందో డీఎంకే సమాధానం చెప్పాలి. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం చాలా కాలంగా నాలాంటి వ్యక్తులు పోరాడుతున్నారు. 2029 ఎన్నికలకే ఈ రిజర్వేషన్ అమలు కావాలని ప్రధాని మోదీ భావించారు. గడచిన 30 ఏళ్లుగా మహిళలు తమకు 33 శాతం రిజర్వేషన్ వస్తుందని ఎదురు చూస్తున్నారు. దేవెగౌడ ప్రధానిగా ఉన్న సమయంలో రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ వ్యతిరేకించింది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించటం అనేది దేశానికి ఓ ప్రగతిశీల విధానం. దీనిని అడ్డుకోవటం ద్వారా కాంగ్రెస్ మహిళా సాధికారితను అడ్డుకుంది. ఇండి కూటమి పార్టీలు మహిళలకు సమాధానం చెప్పాలి. దేశంలో సగం జనాభా మహిళలే. ఈ విషయాన్ని ఇండి కూటమి పార్టీలు ఎందుకు గుర్తించటం లేదు..? మహిళా బిల్లు వీగిపోయేలా చేసిన ఇండి కూటమి ఎన్డీఏ ఓడించలేదు... మహిళలను ఓడించింది. రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్న మహిళల్ని డీఎంకే వంటి పార్టీలు నిరాశ పరిచాయి. కాంగ్రెస్ – డీఎంకే రాజకీయాల కారణంగా మహిళలు ఓడిపోయారు. మహిళలకు రిజర్వేషన్లు అవసరం లేదని డీఎంకే కోరుతోందా...? దక్షిణ భారతదేశానికి డీ లిమిటేషన్ లో సీట్లు పెరగవని అపోహ సృష్టించారు. కనీసం 50 శాతం మేర సీట్లు పెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాలకు రావాల్సిన వాటాను రాకుండా డీఎంకే అడ్డుకుంది. 50 శాతం సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెబుతుంటే ఇబ్బంది ఏమిటి..? గతంలో జనాభా లెక్కల ప్రాతిపదికనే డీలిమిటేషన్ ప్రక్రియ చోటు చేసుకుంది. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ బిల్లు వల్ల తమిళనాడు, ఏపీ, కేరళ, తెలంగాణ, కర్ణాటక లాంటి రాష్ట్రాలకు సీట్లు పెరిగి ఉండేవి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగాలని డీఎంకే కోరుకుంటోందా..? 2027 సెన్సెస్ ప్రకారం చేస్తే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. కొన్ని పార్టీలు సంస్కరణలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి. డీఎంకే తీసుకున్న నిర్ణయం వల్ల మహిళలు నష్ట పోయారు... దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయాయి"అని ఏపీ సీఎం వివరించారు.

**ఎన్డీఏతోనే తమిళనాడుకు పూర్వవైభవం :** "గతంలో తమిళనాడు ఓ బలమైన ఆర్థిక వ్యవస్థ. ఇప్పుడు పరిస్థితి ఏమిటన్నది తమిళ ప్రజలే అంచనా వేయాలి. తమిళనాడుకు పూర్వవైభవం రావాలంటే ఎన్డీఏ అభ్యర్థులకే ఓటు వేయాలి. 5 ఏళ్ల పాటు మేం అధికారంలో లేనప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఓ పార్టీ విధ్వంసం చేసింది. 2024లో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వచ్చింది... 22 నెలల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం. గడచిన ఐదేళ్లుగా చెన్నై అభివృద్ధి ఆగిపోయింది. తమిళ ప్రజలకు ప్రయోజనాలు అందటం లేదు. సంస్కరణలతో ముందుకు వెళ్తేనే భవిష్యత్తు ఉంటుంది. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం చేయూతతోనే అభివృద్ధి, పెట్టుబడులు సాధించగలుగుతున్నాం. 15 బిలియన్ డాలర్లతో గూగుల్ పెట్టుబడి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చింది. క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేయబోతున్నాం. కేంద్రం సహకరిస్తున్నా డీఎంకే దానిని వినియోగించుకోవటం లేదు. తమిళనాడుకు అప్పులు పెరిగాయి... యువత డ్రగ్స్ బారిన పడుతున్నారు. తమిళనాడులో చాలా కుంభకోణాలు చోటు చేసుకున్నాయి. డీఎంకే హయాంలో నేరాల రేటు బాగా పెరిగిపోయింది. తమిళ ప్రజల మధ్య విబేధాలు, విద్వేషాలను తీసుకువచ్చారు. తమిళనాడుకు కేంద్రం లక్షల కోట్ల రూపాయలను అందించింది. సాగర్ మాల కింద రూ. 93 వేల కోట్లను వ్యయం చేశారు. ఎన్డీఏలో భాగస్వామిగా చాలా కాలంగా పనిచేస్తున్నాం... సరైన సమయంలో సరైన నేతగా ప్రధాని మోదీ ఉన్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. గతంలో చెన్నై ఉమ్మడి రాజధానిగా ఏపీ తమిళనాడు కలిసే ఉన్నాయి. ఇప్పుడు చెన్నై వెనుకపడిపోయింది. జయలలిత స్థాపించిన ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి గెలవాలి. అభివృద్ధి సాధించాలి. అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలందరినీ కోరుతున్నాను. జాతి ప్రయోజనాల కోసం, జాతి నిర్మాణం కోసం ఎన్డీఏ గెలవాలి. డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వస్తే ప్రగతి అంటే ఏమిటో మీరే చూస్తారు."అని ముఖ్యమంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి తమిళనాడు పర్యటనలో కేంద్ర మంత్రులు రామ్మోహన్నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడుకు చెందిన బీజేపీ, అన్నాడీఎంకే సహా ఎన్డీఏ పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

**తమిళ పదాలతో సీఎం చంద్రబాబు ప్రసంగం :** కోయంబత్తూరులో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో మధ్య మధ్యలో తమిళ పదాలను ఉపయోగించారు. తమిళంలో కొన్ని పదాలు వాడారు. అనైవరుక్కుం వణక్కం... ఎన్ అన్బాన తమిళ్ నాడు మక్కళే, ఉంగళుడన్ ఎన్ పిరందనాళ్లిల్ ఇంగే ఇరుప్పదు రొంబవే సంతోషం.(అందరికీ నమస్కారం... నా ప్రియమైన తమిళనాడు ప్రజలారా, నా పుట్టినరోజు రోజున మీతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది.) అంటూ తన పుట్టిన రోజున తమిళనాడుకు రావడం సంతోషంగా ఉందంటూ తమిళ భాషలో చెప్పారు. అలాగే మున్నేట్రం వేణ్డుమా... వేలైవాయుప్ప గళ్ వేణ్డుమా... అప్పడియానాల్ మధ్యతిల్ మోడీజీ ఇరుక్క వేణ్డుం... మానిలతిల్ అమ్మ ఆట్చి వర వేణ్డుం. ఇదుక్కు ఎన్డీఏ కూట్టణియై వెట్రి పెర చెయ్యుంగళ్..(మీకు అభివృద్ధి కావాలా... ఉద్యోగ అవకాశాలు కావాలా? అలా అయితే కేంద్రంలో మోడీజీ ఉండాలి. రాష్ట్రంలో అమ్మ జయలలిత పాలన రావాలి. అందుకోసం ఎన్డీఏ కూటమికి విజయం చేకూర్చండి.) అంటూ జయలలితను గుర్తు చేస్తూ తమిళ భాషలో ప్రసంగించారు. గతంలో వివిధ సందర్భాల్లో చంద్రబాబు తమిళనాడులో ప్రచారం చేసినా... ఈ స్థాయిలో తమిళంలో కామెంట్లు ఎప్పుడూ చేయలేదు. కానీ ఈసారి తమిళ భాషలో కొన్ని వ్యాఖ్యలు చేసి తమిళ ప్రజలను సీఎం చంద్రబాబు ఆకట్టుకున్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్... డబుల్ డెవలప్మెంట్



(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. గతంలో కూడా కాంగ్రెస్ మహిళా రిజర్వేషన్ బిల్లుకు సహకరించలేదని గుర్తుచేశారు. క్రెడిట్ అవసరం లేదని, ప్రతిపక్షాలకే క్రెడిట్ ఇస్తామని ప్రధాని చెప్పిన తర్వాత కూడా బిల్లును అడ్డుకున్నారని చంద్రబాబు విమర్శించారు. నియోజకవర్గాల సంఖ్య 50 శాతం పెరుగుతుందని స్పష్టంగా చెప్పినప్పటికీ ఎందుకు వ్యతిరేకించారో డీఎంకే సమాధానం చెప్పాలని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

**ఎన్డీఏ గెలుపు... అభివృద్ధికి మలుపు :** తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ అవసరమని, ఎన్డీఏ ప్రభుత్వం గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఏపీ సీఎం అన్నారు. ఏపీలో గత పాలకులు విధ్వంసం సృష్టిస్తే... తాము కేవలం 22 నెలల్లోనే రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఇది సాధ్యమైందన్నారు. గోదావరి నుంచి కావేరి వరకు నీటిని తీసుకువెళ్లేలా నదుల అనుసంధానం చేపడతామని, గంగా–కావేరి కలయిక లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దీనికి కేంద్రంలో మోదీ నాయకత్వం కొనసాగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగనివ్వనని, ఈ ప్రాంత అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తమిళనాడు కొన్ని అంశాల్లో వెనుకబడిందని, దీనికి కారణం ఎవరో ప్రజలకు తెలుసని ముఖ్యమంత్రి అన్నారు.

**డీఎంకే పాలనలో తిరోగమనం :** బసవ జయంతి వంటి పవిత్రమైన రోజున ఈ ప్రాంతానికి రావడం తన అదృష్టమని సీఎం చెప్పారు. తమిళనాడు రాష్ట్రంలో అప్పుల భారం పెరిగిందని, శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, డ్రగ్స్ సమస్య, మహిళలపై దాడులు, కస్టోడియల్ మరణాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం ధరలు పెంచి డీఎంకే ప్రభుత్వం ఆదాయం పెంచుకుంటోందని విమర్శించారు. అభివృద్ధి, ఉద్యోగాల కోసం కేంద్ర సహకారం కీలకమని, మాజీ సీఎం జయలలిత స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధి జరగాలని సూచించారు. ఎన్డీఏకు వేసే ప్రతి ఓటు తమిళనాడు అభివృద్ధికి దోహదపడుతుందని, ప్రతి ఇల్లు, ప్రతి వ్యక్తి గెలిచే పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో స్థానిక ఎన్డీఏ పక్ష నేతలు పాల్గొన్నారు.

## అన్న వితరణకు వేదికగా అన్నక్యాంటీన్లు



(మొదటి పేజీ తరువాయి)

రూ. 5 లకే మంచి ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఆటో డ్రైవర్లు, ముఠా కార్మికులు, పేదలు బయట భోజనం చేయాలంటే రూ. 100 చెల్లించాలి. అక్షయపాత్ర ఫౌండేషన్ సెంట్రలైజ్డ్ కిచెన్‌తో ఆహారం ఎంతో రుచిగా, నాణ్యతతో అన్నక్యాంటీన్లకు సరఫరా చేస్తున్నారు' అని అన్నారు.

**అన్నం పెట్టేవారిని అరెస్ట్ చేశారు :** 'గత ప్రభుత్వం దుర్మార్గంగా అన్నక్యాంటీన్లను మూసేసింది. భోజనం పెడతామంటే తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారు. ఇది వారి ఆలోచనా విధానానికి నిదర్శనం. పేదలు కడుపునిండా అన్నం తింటే భరించలేని వారు రాజకీయాల్లో ఉన్నారు. అన్నక్యాంటీన్లు మూసివేసేందుకు వారికి మనసెలా వచ్చిందో..? అలాంటి వారు రాష్ట్రాన్ని పాలించారంటే ప్రజలు ఆలోచించుకోవాలి. ప్రజా ప్రభుత్వం వచ్చాక అన్నక్యాంటీన్లను పున:ప్రారంభించాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లు పని చేస్తున్నాయి. ఇటీవల 62 ప్రారంభించాం. ఇంకో 5 క్యాంటీన్లు ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయి. గౌరవంగా పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకునేందుకు అన్న క్యాంటీన్లకు శ్రీకారం చుట్టాం. భువనేశ్వరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. నా పుట్టిన రోజు సందర్భంగా అన్న క్యాంటీన్ల ఒక రోజు నిర్వహణకు రూ. 76 లక్షల విరాళాన్ని అందించి స్ఫూర్తిగా నిలిచారు. ప్రభుత్వం అన్నం పెట్టలేక కాదు... కానీ అన్న క్యాంటిన్లను స్ఫూర్తికి వేదికగా మార్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరుతున్నాం. ఇది ఒక ప్రజా ఉద్యమంలా మారాలి. అన్న క్యాంటీన్‌లు కూడా పీ4లో కూడా భాగమే. పీ4లో భాగంగా అట్టడుగున ఉన్న 20 శాతం మందిని 10 శాతం మార్గదర్శులు ఆదుకోవాలని కోరుతున్నా.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

**భోజనం ఎలా ఉంటోంది? : సీఎం చంద్రబాబు :** పటమట అన్నక్యాంటీన్‌లో అందరితో కలిసి అల్పాహారం తీసుకున్న సీఎం చంద్రబాబు... అక్కడ వారిని భోజనం నాణ్యత, రుచి గురించి అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ రోజూ పరిశుభ్రంగా ఉంటుందా... అని అడగ్గా పరిశుభ్రంగానే ఉంటుందని వారు బదులిచ్చారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు గురించి చర్చించారు. ఆటో డ్రైవర్ సేవలో, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, ఇతర సూపర్ సిక్స్ పథకాలపై అభిప్రాయం తెలుసుకున్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా భువనేశ్వరి అన్నక్యాంటీన్లకు విరాళం అందించారని... సంపాదనలో మీరూ భువనేశ్వరిని ఆదర్శంగా తీసుకోవాలని సీఎం వ్యాఖ్యానించారు. అన్న క్యాంటీన్‌లో అల్పాహారం అనంతరం అక్కడి వారితో కలిసి సీఎం చంద్రబాబు, భువనేశ్వరి ఫోటోలు దిగారు.

## ఏపీ ఉద్యోగ నియామకాల్లో కొత్త నిబంధనలు

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉంటాయి. అభ్యర్థి యొక్క స్థానికతను వరుసగా నాలుగు సంవత్సరాల నివాసం లేదా విద్యాభ్యాసం ప్రాతిపదికన నిర్ధారిస్తారు. ఈ మార్పుల వల్ల స్థానిక యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో అధిక అవకాశాలు లభించనున్నాయి.

## ఉపాధి హామీ... రూ.1805 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

వేతన ఎఫ్టీఓల అప్‌లోడ్ ఆధారంగా నేరుగా వేతనదారుల బ్యాంకు ఖాతాలకు మొత్తాలు జమ అవుతాయని, ఇప్పటివరకు పని చేసిన వేతనదారులందరికీ పూర్తి వేతనాలు త్వరలోనే వారి ఖాతాలకు చేరుతాయని తెలిపారు.

బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి మరియు సామాజిక భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నైపుణ్య వికాసం రాష్ట్ర ప్రగతికి కీలకం

(మొదటి పేజీ తరువాయి)



ఆర్థిక, సామాజిక రంగాలకు అవసరమైన సేవల డిమాండ్ గుర్తింపు, లభ్యతల మధ్య వ్యత్యాసాలను గుర్తించి, కొరతను తీర్చే దిశగా శిక్షణా కార్యక్రమాల్ని చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. 21వ శతాబ్దపు ఆర్థిక వ్యవస్థ వికాసంలో అందరూ పాల్గొనే విధంగా దోహదపడేందుకు నూతన జనాభా నిర్వహణ కోసం రూపొందించిన 5 స్థంభాల్లో (5 పిల్లర్స్) భాగంగా నైపుణ్యం అంశాన్ని పొందుపరిచినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

**'నైపుణ్యం' లక్ష్యాలు :** ఈ దిశగా...2035 నాటికి 95 శాతం ప్రజలకు డిజిటల్ అక్షరాస్యతను కల్పించడం, 75 శాతం ప్రజలకు గుర్తించిన మేరకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం, శిక్షణ పొందినవారిలో 80 శాతానికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం, శిశు సంరక్షణ మరియు వృద్ధులకు అవసరమైన సేవలందించేందుకు లక్ష మందికి సర్టిఫికెట్ కోర్సుల్ని అందించడం, శ్రామిక శక్తి భాగస్వామ్యంలో మహిళల వాటాను 25 శాతం పెంచడం వంటి లక్ష్యాల్ని నిర్ధారించినట్లు మంత్రి తెలిపారు.

**పారిశ్రామిక ప్రగతికి దోహదం :** రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతున్నందున పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణా కార్యక్రమాల్ని చేపడతారని, ఈ దిశగా ఐటి, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, క్వాంటం కంప్యూటింగ్ కు అవసరమైన శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. రూ. 13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడుల కోసం విశాఖపట్నంలో జరిగిన 610 ఎంవోయు(ఎంఓయు)లు , ఇతర ఒప్పందాల మేరకు అవసరాల్ని గుర్తించి కార్యక్రమాల రూపకల్పన జరుగుతుందని మంత్రి వివరించారు. శిక్షణా కార్యక్రమాల రూపకల్పనలో పారిశ్రామిక వేత్తలు, ఇతర పెట్టుబడిదారులకు తగు ప్రాతినిధ్యాన్ని కల్పిస్తామన్నారు.


**శిక్షణా కార్యక్రమాల రూపకల్పన :** మూడంచెలలో నైపుణ్యాభివృద్ధి కలిగించేలా కార్యక్రమాలుంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. పిన్న వయసు నుండే తగు సామర్థ్యాన్ని కల్పించే దిశగా ప్రాథమిక స్థాయి కోర్సులు పెట్టడంతో పాటు ఇప్పటికే పనిచేస్తున్న వివిధ వయస్కుల వారి ఉత్పాదకను పెంచేందుకు కూడా శిక్షణ ఇవ్వడం జరుగుందని మంత్రి తెలిపారు. ఈ దిశగా 6వ తరగతి నుంచే తగు విషయ పరిజ్ఞానాన్ని కల్పిస్తామని పేర్కొన్నారు. పెరుగుతున్న డిమాండ్‌లకు అనుగుణంగా శిశు పాలన మరియు వృద్ధాప్య సేవలందించేందుకు గాను లక్ష మందికి శిక్షణ ఇచ్చేందుకు రూపకల్పన జరిగిందన్నారు. ఉన్నత స్థాయి నైపుణ్యావసరాలను తీర్చేందుకు సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

నేర్చుకోవడం అనేది 25 ఏళ్లకు పరిమితం కాదని, వయసు మీరిన వారికి కూడా వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చి అన్ని వయసుల వారూ సామాజిక, ఆర్థిక వికాసానికి దోహదపడేలా చర్యలుంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. సమగ్ర ఆర్థిక, సామాజిక ప్రగతి ద్వారా ఐచ్ఛికంగా అధిక సంతానోత్పత్తి దిశగా భార్యాభర్తలు నిర్ణయాన్ని తీసుకునేలా వీలైన వాతావరణాన్ని కల్పించేందుకు, తద్వారా జనాభా స్థిరీకరణతో 2.40 ట్రిలియన్ కోట్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ లక్ష్య సాధన దిశగా కార్యక్రమాల్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో పిన్న వయస్కులు, వృద్ధుల సమతూకంతో సుస్థిర అభివృద్ధి కోసం సంతానోత్పత్తి రేటు 2.10 అవసరంకాగా, ప్రస్తుతం ఈ రేటు 1.50 మాత్రమే ఉండడంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. అనుకూలమైన జనాభా స్థిరీకరణ దిశగా ప్రభుత్వం సమగ్ర విధానాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. ఈ దిశగా సాగే ప్రయత్నాల్లో భాగంగా లభించే అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## కొండపల్లి బొమ్మలకు విశ్వవ్యాప్త గుర్తింపు తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)



పూర్తి సహకారం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

ముగింపు వేడుకల్లో భాగంగా నిర్వహించిన బొమ్మల దర్బార్, తోలుబొమ్మలాట, కార్నివాల్ వంటి కార్యక్రమాలను మంత్రి ఆసక్తిగా తిలకించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఉత్సవాలను విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, అధికారులు మరియు నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లకు అవార్డులు ప్రదానం చేశారు.

అంతకుముందు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆహ్వానం మేరకు స్థానిక టీడీపీ కార్యాలయానికి వెళ్లిన మంత్రి దుర్గేష్ కి కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఇదే వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించి, కేక్ కట్ చేసి మంత్రి దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు.

**ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి :** మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, మంత్రి దుర్గేష్ నేతృత్వంలో రాష్ట్రంలో పర్యాటక రంగం దూసుకుపోతోందని కొనియాడారు. కొండపల్లి ఖిల్లాను మరింత అభివృద్ధి చేయాలని, భవిష్యత్తులో కొండపల్లి పేరుతో ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటును పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ విశ్వనాథన్, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వివిధ శాఖల అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భారత్ - దక్షిణ కొరియా 'సమగ్ర' మైత్రి



(మొదటి పేజీ తరువాయి)

అలాగే పారిశ్రామిక సహకారం, హరిత ఇంధనం, డిజిటల్ వాణిజ్య రంగాల్లో మరింత లోతైన సహకారానికి గల అవకాశాలపై చర్చించాం" అని గోయల్ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

2010 జనవరిలో అమల్లోకి వచ్చిన జజూరా ఒప్పందంపై ఇరు దేశాలు దృష్టి సారించాయి. ఇప్పటివరకు దీనికి సంబంధించి 10కి పైగా సమీక్షా సమావేశాలు జరిగాయి. ఉక్కు, బియ్యం, రొయ్యల వంటి కొన్ని ఉత్పత్తుల ఎగుమతులను పెంచే ఉద్దేశంతో దక్షిణ కొరియా మార్కెట్‌లో ఈ ఉత్పత్తుల విస్తరణకు అవకాశం ఇవ్వాలని భారత్ గతంలో కోరింది. కొరియా సంస్థలు భారతీయ ఉక్కును కొనుగోలు చేయకపోవడం వంటి సమస్యలను కూడా భారత్ ప్రస్తావించింది.

**దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం :** అంతకుముందు మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం లభించింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలు లీ జే మ్యుంగ్, ఆయన భార్య కిమ్ హీ క్యుంగ్‌లకు సాదర స్వాగతం పలికారు. అనంతరం లీ సైనిక గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత రాజ్‌ఘాట్‌కు వెళ్లిన జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. గాంధీజీ విగ్రహానికి పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అక్కడ ఉన్న సందర్శకుల పుస్తకంలో లీ తన సందేశాన్ని రాసి సంతకం చేశారు. ఎనిమిదేళ్ల తర్వాత దక్షిణ కొరియా దేశాధినేత భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

## డ్వాక్రా మహిళల రుణాల పరిమితి భారీగా పెంపు

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఇందులో భాగంగా ప్రస్తుతం ఇస్తున్న రూ.లక్ష రుణానికి అదనంగా మరో రూ. 2 లక్షల వరకు రుణం అందనుంది. ఇక ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రత్యేక రాయితీతో కూడిన రూ. 4 లక్షల వరకు రుణం పొందే అవకాశం కల్పించారు. అయితే, గతంలో తీసుకున్న రుణాలను సక్రమంగా నిర్ణీత గడువులోగా చెల్లిస్తున్న మహిళలకు మాత్రమే ఈ అదనపు రుణాలు మంజూరు చేయనున్నారు. రేపటి నుంచి నెల రోజుల పాటు 'సెర్ప్' అధికారులు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి గ్రామ సంఘం నుంచి వ్యాపార ఆసక్తి కలిగిన 15 మంది మహిళలను అధికారులు ఎంపిక చేసి, వారికి రుణ మంజూరు ప్రక్రియలో సాయం అందించనున్నారు.

# ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



- సీఎం స్ఫూర్తితో రక్తదానం చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు
- రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం వరమన్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్): ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి నాయకత్వం వరమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో వంద మందికిపైగా కూటమి నాయకులు రక్తదానం చేశారు. సీఎం చంద్రబాబు స్ఫూర్తితో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే నసీర్ శుభాకాంక్షలు తెలిపారు. తొలుత గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో 76 కేజీల కేక్ ను ఎమ్మెల్యే నసీర్, కూటమి నాయకులు కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన సీఎం గారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. 1994 సంవత్సరంలోనే హైదరాబాద్ వంటి ప్రాంతంలో హైటెక్ సిటీకి సీఎం చంద్రబాబు నాంది పలికారని, ఇప్పుడు కొన్ని వేల మంది యువతకు ఉజ్వల భవిష్యత్తుగా నిలిచిందని చెప్పారు. ఆ రోజుల్లో కొండలో హైటెక్ సిటీ ఏంటంటూ ఎగతాళి చేశారని, ఇప్పుడు అమరావతిపైనా అదే విధంగా ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు. విజనరీ ఉన్న నాయకులు కాబట్టే అమరావతి రాజధాని ప్రాంతంలో క్వాంటమ్ వ్యాలీ వంటి పెద్ద పెద్ద కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. కేవలం సీఎం చంద్రబాబుపై అపార నమ్మకంతో రాష్ట్రానికి పెట్టుబడుల వరద వస్తుందని చెప్పారు.

# తాడేపల్లి స్క్రిప్ట్ ప్రకారమే కడపలో వైసీపీ నేత హత్య

(మొదటి పేజీ తరువాయి)



సొంత బాబాయి వైఎస్ వివేకానంద రెడ్డిని అత్యంత కిరాతకంగా గొడ్డలితో నరికి చంపి, ఆ నెపాన్ని ఇతరులపైకి నెట్టి రాజకీయంగా లబ్ధి పొందిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. ఆ రోజు మొదలైన 'గొడ్డలి పోటు' రాజకీయం నేడు క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు పాకింది. కడపలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్త దస్తగిరిని సైతం నిర్దాక్షిణంగా పొట్టనబెట్టుకున్నారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, మాజీ డిప్యూటీ మేయర్ అయిన నిత్యానంద రెడ్డి తన రూ. 100 కోట్ల రియల్ ఎస్టేట్ లావాదేవీలకు అడ్డుగా ఉన్నాడనే ఏకైక కారణంతో దస్తగిరిని అంతమొందించడం దారుణం. వివేకా హత్య జరిగినప్పుడు రక్తపు మడుగులో ఉన్న బాబాయి మృతదేహాన్ని గుండెపోటుగా చిత్రీకరించి, సాక్ష్యాలను ఏ రకంగా అయితే తుడిచిపెట్టారో.. నేడు దస్తగిరి హత్య విషయంలోనూ అదే పంథాను అనుసరిస్తున్నారు. హత్య చేసిన నిందితులు నేరుగా వెళ్లి నిత్యానంద రెడ్డిని కలవడం చూస్తుంటే, ఈ హత్యల వెనుక ఎవరి అండదండలు ఉన్నాయో స్పష్టమవుతోంది. రాష్ట్రంలో హత్య రాజకీయాలకు, గొడ్డలి సంస్కృతికి వైఎస్ఆర్సిపి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు రక్షణ లేకపోగా, అడ్డు వస్తే సొంత మనుషులనే చంపేసే స్థాయికి ఆ పార్టీ నేతలు దిగజారిపోయారు.

వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డిది రాజకీయ ఆలోచన కాదు, అది పక్కా 'క్రిమినల్ మైండ్' అని రాష్ట్ర మంత్రి తీవ్రంగా విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో సాగుతున్న హత్యాయత్నాలు, దాడులే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గతంలో జగన్ పరామర్శ యాత్రలో జరిగిన ఘటనను గుర్తు చేస్తూ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. "సాధారణంగా రోడ్డు మీద ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదానికి గురైతేనే మనం కారు ఆపి మానవత్వంతో ఆసుపత్రికి పంపిస్తాం. కానీ జగన్మోహన్ రెడ్డి తన కాన్వాయ్ చక్రాల కింద సొంత కార్యకర్త నలిగి చనిపోతుంటే, కారు కింద నిమ్మకాయ నలిగినట్లుగా భావించి.. ఆ శవాన్ని పక్కన పొదల్లోకి విసిరేసి వెళ్లారంటే ఆయనలో మానవత్వం ఉందా?" అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి అధికారం, డబ్బు తప్ప మరేమీ కనిపించవు. తన ప్రయోజనం కోసం బాబాయ్ అయినా, చెల్లి అయినా, తల్లి అయినా, చివరికి ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసే కార్యకర్త అయినా ఆయన దృష్టిలో కేవలం ఒక వస్తువు మాత్రమే. అడ్డు వస్తే ఎవరినైనా తొలగించుకుంటూ పోయే 'గొడ్డలి సంస్కృతి'ని రాష్ట్రం చూస్తోందని విమర్శించారు.

నాడు వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి, ఆ సాక్ష్యాలను తుడిచిపెట్టి, గుండెపోటుగా చిత్రీకరించారు. ఆ 'నారాసుర రక్త చరిత్ర'ను చంద్రబాబు నాయుడు గారి మీదకు నెట్టడానికి జగన్ ఎంతగా ప్రయత్నించారో ప్రజలందరూ చూశారు. జగన్ దృష్టిలో తన సొంత చిన్నాన్న అయినా, తల్లి అయినా, చెల్లి అయినా కేవలం రాజకీయ పావులే తప్ప మరేమీ కాదు. 2018లో 'కోడికత్తి' డ్రామాతో సానుభూతి పొంది అధికారంలోకి వచ్చిన జగన్, ఆ కేసులో నిందితుడిగా ఉన్న ఒక పేద దళిత బిడ్డ జీవితాన్ని ఎలా బలిపెట్టారో మనం చూశాం. తన గెలుపు కోసం ఒక సామాన్యుడి జీవితాన్ని నాశనం చేయడమే జగన్ మార్క్ రాజకీయం. వైసీపీ కార్యకర్తలు గమనించాలి.. మిమ్మల్ని జగన్మోహన్ రెడ్డి తన అధికార దాహం తీర్చుకోవడానికి కేవలం 'టూల్స్' (పనిముట్లు) లాగా మాత్రమే వాడుకుంటారు. అవసరం తీరాక పెద్ద దస్తగిరి లాగా మిమ్మల్ని గాలికి వదిలేస్తారు, లేదా ఆస్తుల కోసం మీ ప్రాణాలనే బలి తీసుకుంటారు. 2024 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి ఓడించినా, జగన్ లో మార్పు రాలేదు. తనను ఓడించారనే కక్షతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందకూడదని, ప్రజలు సుఖంగా ఉండకూడదని ఆయన కోరుకుంటున్నారు. "చంపేస్తాం, నరికేస్తాం, అంతు చూస్తాం" అనే మాటలు తప్ప ఆయన నోటి నుండి ఒక నిర్మాణాత్మకమైన మాట రావడం లేదు. ప్రశాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మళ్ళీ చిచ్చు పెట్టాలని, అభివృద్ధికి అడ్డుపడాలని జగన్ ప్రయత్నిస్తున్నారు. ప్రజలు తనను గద్దె దించారన్న కోపంతో, రాష్ట్రాన్ని కష్టాల్లోకి నెట్టాలని కుట్రలు పన్నుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, తన రూ. 100 కోట్ల సెటిల్మెంట్లకు అడ్డు వస్తున్నాడనే ఉద్దేశంతో కార్యకర్త దస్తగిరిని చంపించారంటే.. ఆ పార్టీలో ప్రాణాల కంటే పైసలకే ఎక్కువ విలువ ఉందని అర్థమవుతోంది. తాడేపల్లితో ఉన్న ఆర్థిక అనుబంధం వల్లే ఇటువంటి కబ్జాలు, సెటిల్మెంట్లు యథేచ్ఛగా సాగుతున్నాయని మంత్రి విమర్శించారు. సాధారణంగా ఏదైనా రాజకీయ పార్టీ ఓడిపోతే.. "మేము తప్పులు సరిదిద్దుకుంటాం, మళ్ళీ అధికారంలోకి వస్తే మంచి పాలన అందిస్తాం" అని ప్రజలకు చెపుతుంది. కానీ జగన్ రెడ్డి పార్టీ మాత్రం "నరుకుతాం, తొక్కేస్తాం, అంతు చూస్తాం" అంటూ వీధి రౌడీల్లా మాట్లాడుతోంది. ఇటువంటి హింసాత్మక భావజాలం ఉన్న పార్టీకి ప్రజాస్వామ్యంలో ఉండే అర్హతే లేదని ఆయన ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి తన క్రిమినల్ మైండ్‌తో రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవడం, ఉన్న పనులను పడగొట్టడం, ప్రజలను బెదిరించడమే లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ 'గొడ్డలి పార్టీ'గా, 'రప్ప రప్ప' పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రశాంతత వర్ధిల్లాలంటే ఇటువంటి హింసను ప్రోత్సహించే నాయకత్వానికి రాష్ట్రంలో చోటు ఉండకూడదని మంత్రి పిలుపునిచ్చారు. డబ్బు కోసం, అధికారం కోసం సొంత మనుషులనే మింగేసే ఇటువంటి విష సంస్కృతిని అంతమొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. "జగన్ రెడ్డి గారూ.. మీ నేతలు చేసే ప్రతి కబ్జా, ప్రతి సెటిల్మెంట్ వాటా తాడేపల్లికి చేరుతున్న మాట వాస్తవం కాదా? మీ ధనదాహానికి అడ్డు తగిలితే సొంత కార్యకర్తలనైనా నిర్దాక్షిణంగా చంపేస్తారా? ఈ 'రౌడీ రాజకీయం' ఇకపై సాగదు. మీ గొడ్డలి సంస్కృతికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు శాశ్వతంగా సమాధి కట్టడం ఖాయమని హెచ్చరించారు.

# మైదుకూరులో ఘనంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు..




మైదుకూరు(జర్నలిస్ట్ ఫైల్ ): మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు నేడు మైదుకూరు నందలి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుతూ ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర మైనారిటీ నాయకుడు సలీం టీడీపీ జిల్లా కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పునాది వేసిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవిస్తూ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సారథ్యంలో మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మండల అధ్యక్షుడు భీమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆకుల కృష్ణయ్య, సంజీవ రెడ్డి, టీడీపీ నాయకులు బి. ఎన్. సీను, ధనపాల రవి, పాలమాబు, రాధాకృష్ణ, అక్బర్, శంకర్ రెడ్డి, గుండంరాజు సుబ్బయ్య జయభరత్ రెడ్డి సీర్ల నాగ మోహన్ లక్ష్మీనారాయణ రెడ్డి, బండి అమర్నాథ్ తదితరులు మరియు పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# 26న సెన్సస్ 5 కె రన్



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): జనాభా గణనపై ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఈ నెల 26న "సెన్సస్ 5 కె రన్" నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. యం. సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం సమీక్షించారు. జిల్లాలో స్వీయ జన గణన అందరూ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసీల్దార్లు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి మండలంలో ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో స్వీయ గణనకు శిక్షణ పొందిన సిబ్బందిని, స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బందిని మ్యాపింగ్ చేయాలని, మంగళ వారం నాటికి జిల్లాలో గల రెండు లక్షలకు పైగా ఉన్న ఉపాధి వేతనదారుల స్వీయ గణన పూర్తి కావాలని ఆదేశించారు. 22వ తేదీన విద్యా సంస్థలలో, 23న అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, ఆశా వర్కర్లు, ఏ. ఎన్. ఎంలు, 24న గిరిజన ప్రాంతాలు, వారపు సంతలు, 25న పట్టణ ప్రాంతాల్లోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వృద్ధాశ్రమాలు,

27న పరిశ్రమలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థలు, 28న డ్వాక్రా సంఘాల సభ్యులు, 29న పోలీస్ సిబ్బంది, 30వ తేదీన ఉపాధి హామీ కూలీలకు రెండవ విడతగా స్వీయ గణన చేయాలని సూచించారు. స్వీయ గణన వలన మే ఒకటో తేదీ నుండి మే నెలాఖరు వరకు జరిగే గణన వేగవంతంగా జరుగుతుందని అన్నారు. జనాభా గణనపై హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**పి.జి.ఆర్.ఎస్ అర్జీలు 12 గంటల లోగా పరిశీలించాలి**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి. జి. ఆర్. ఎస్)లో అందిన అర్జీలు 12 గంటల లోగా పరిశీలించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువు దాటిన వరకు పరిష్కరించకపోతే సంబంధిత జిల్లా అధికారి వివరణ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. ఎస్. కె. ఖాజావలి, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతి బసు, జిల్లా విద్యా శాఖ అధికారి డా. షేక్ సలీం భాషా, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, జిల్లా పౌర సరఫరాల అధికారి పి. కోమలి పద్మ, డి. ఆర్. డి. ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి. విజయ లక్ష్మి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీ. ఇ. ఓ సి. హెచ్. కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా సీఎం "బర్త్ డే" వేడుకలు



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదిన వేడుకలు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న దార్శనికుడు చంద్ర బాబు నాయుడు క్షేమంగా, ఆరోగ్యంగా నూరేళ్లు వర్ధిల్లాలని కోరుతూ పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జాతీయ ఉపాధ్యక్షులు టీడీ జనార్ధన్, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు సహా పలువురు కీలక నేతలు, నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. "చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్ళీ స్వర్ణాంధ్రగా మారుతుందని, ఆయన అనుభవం రాష్ట్ర భవిష్యత్తుకు శ్రీరామరక్ష" అని కొనియాడారు. కార్యకర్తల కేరింతలు, నినాదాలతో పార్టీ కార్యాలయం పండుగ వాతావరణాన్ని తలపించింది. అనంతరం కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయాలు, ప్రజా సంక్షేమంపై టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు లిటీడీ జనార్ధన్ రచించిన లి"మన చంద్రన్న 2"లి పుస్తకాన్ని అభిమానులు సమక్షంలో విడుదల చేశారు. ముందుగా తొలి కాపీని సీఎం చంద్రబాబు గారికి టీడీ జనార్ధన్ గారు అందజేశారు. అనంతరం ఏపీ నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ స్వయంగా రచించి పాడిన లి"తెలుగునేల పుణ్యఫలం చంద్రబాబు నాయుడు"లి అనే వీడియో పాటను విడుదల చేశారు. ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు 76 వసంతాలకు గుర్తుగా 76 కేజీల భారీ కేక్‌ను కట్ చేశారు. సీఎం జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో మిఠాయిలు పంపిణీ చేయడంతో పాటు, పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. లిఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, ఏపీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, ఏపీ మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్‌పర్సన్ పీతల సుజాత, ఏపీ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి బోర్డు చైర్మన్ కృష్ణయ్య, ఏపీ ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డ్ చైర్మన్ కె. కె. చౌదరి, నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి, శ్రీశైలం ఆలయ కమిటీ మెంబర్ ఏవీ రమణ, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్, అన్నవరం దేవస్థానం మెంబర్ రావిపాటి సత్యనారాయణ, గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వందనదేవి, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, నేతలు వేమూరి ఆనందసూర్య, బోడ్డులూరి వెంకటేశ్వరరావు, చప్పిడి రాజశేఖర్, చెన్నుపాటి గాంధీ, పర్చూరి కృష్ణ, వల్లూరి కిరణ్లి తదితరలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తూ విమర్శలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే పుట్టా

- పి యస్ కె బస్ షెల్టర్ అని పెట్టడమే కారణం
- టిడిపి నాయకుల అత్యుత్సాహం తో ఎమ్మెల్యేకు చెడ్డపేరు




బ్రహ్మంగారి మఠం(జర్నలిస్ట్ ఫైల్ ): ఎక్కడైనా ఎప్పుడైనా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా నాయకులకు కార్యకర్తలకు పని చేయకుండా విమర్శలు ఎదుర్కొనే నాయకులను మన చూస్తూ ఉంటాము. కానీ మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠం మండలం లో జరుగుతున్న పరిణామాలుతో బ్రహ్మంగారి మఠం మండల తెలుగు దేశం పార్టీ నాయకుల అత్యుత్సాహ పనితీరుతో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అభివృద్ధి చేస్తూ ప్రజల్లో విమర్శలు ఎదుర్కోవలసి వస్తుంది. వివరాలలోకి వెళితే బ్రహ్మంగారి మఠం ఐదు రోడ్ల కూడలి నందు బస్ షెల్టర్ లేక బ్రహ్మంగారి భక్తులు స్థానిక ప్రజలు దాదాపు ఐదు సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతూ ఉన్నారు. ఎన్నో పత్రికల ద్వారా సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తన సొంత నిధులతో బస్ షెల్టర్ ఏర్పాటు చేసి భక్తులకు బ్రహ్మంగారి మఠం మండల ప్రజలకు నిలువ నీడ నిచ్చారు.

**పియస్‌కె బస్ షెల్టర్ అని పేరు పెట్టడం కరెక్టేనా?**

మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తన సొంత నిధులతో బ్రహ్మంగారి మఠం ఐదు రోడ్ల సెంటర్ నందు ప్రభుత్వ స్థలంలో బస్ షెల్టర్ నిర్మించారు. కానీ ఆ బస్ షెల్టర్ కు పి యస్ కె బస్ షెల్టర్ అని బోర్డ్ పెట్టారు. కానీ స్థానిక ప్రజలు ఈ విషయంపై ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ని స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులను విమర్శిస్తూ ఉన్నారు. ఎమ్మెల్యే దగ్గర మెప్పు పొందడానికి బ్రహ్మంగారి మఠం మండల టిడిపి నాయకులు ఈ విధంగా బోర్డు పెట్టడం సరైన పద్ధతి కాదు అని విమర్శలు గుప్పిస్తూ ఉన్నారు.

**శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి బస్ షెల్టర్ అని పెట్టాలి**

బ్రహ్మంగారి మఠం ఐదు రోడ్ల సెంటర్ నందు భక్తులు, మండల ప్రజలకు అవసరం కోసం నిర్మించిన బస్ షెల్టర్ కు,ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నిధులతో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి బస్ షెల్టర్ అని బోర్డ్ పెట్టడం మంచి పద్ధతి అని స్థానిక ప్రజలు భక్తులు కోరుకుంటున్నారు. రాజకీయ నాయకులకు భయపడి బహిరంగంగా ఈ విషయంపై చర్చించక పోయినా కూడా లోలోపల ఎమ్మెల్యే పుట్టా పై సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తున్నారు. మైదుకూరు నియోజక వర్గం దువ్వూరు లో కూడా ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్మించిన బస్ షెల్టర్ కూడా ఈ విధంగా పేరు పెట్టలేదు అని స్థానిక ప్రజల గుర్తు చేశారు. అంతే కాకుండా బ్రహ్మంగారి మఠం లో నిర్మించిన ఈ బస్ షెల్టర్ కు పి యస్ కె బస్ షెల్టర్ అని బోర్డ్ పెట్టే విషయం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు తెలియక పోయి ఉండవచ్చు అని ఆయన దగ్గర మెప్పు పొందడం కోసమే బ్రహ్మంగారి మఠం మండల టిడిపి నాయకులు ఈ పని చేసి ఉంటారు అని ప్రజల వాదన. కాబట్టి ఇప్పటికైనా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు స్పందించి అక్కడ పెట్టిన బోర్డును తొలగించి... ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నిధులతో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి బస్ షెల్టర్ అని పేరు పెడితే బాగుంటుంది అని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంపై మండల టిడిపి నాయకులు స్పందిస్తారో లేక మాకు చెప్పేది ఎవరు మమ్మల్ని ఆపేది ఎవరు మేము చెప్పిందే వేదం మేము చేసేదే చట్టం అనే పద్ధతిలో వ్యవహరిస్తారో వేచి చూడాలి.

# ఎమ్మెల్యే ఆదేశాలతో నూతన మోటర్ ఏర్పాటు-కానాల

- ప్రజలకు నీటి కష్టాలు రానివ్వం:ఎమ్మెల్యే పుట్టా
- వేసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే లిపుట్టాసుధాకర్ యాదవ్



బ్రహ్మంగారి మఠం (జర్నలిస్ట్ ఫైల్ ) :మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీ డి. అగ్రహారం గ్రామంలో గత కొద్ది రోజులనుండి గ్రామంలో ప్రజల అవసరాలకు వినియోగించు కునే మోటార్ ప్రతిసారి మరమ్మత్తులకు గురవుతుండటంతో టీడీపీ మండల అధ్యక్షులు లిచెన్నుపల్లి సుబ్బారెడ్డిలి సూచనలతోకడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు లికానాల మల్లికార్జున రెడ్డిలి ఎమ్మెల్యే లిపుట్టా సుధాకర్ యాదవ్‌లి దృష్టికి తీసుకెళ్ళగా వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాల దృష్ట్యా వెంటనే దాని స్థానంలో కొత్త మోటర్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడంతో పాత మోటార్ స్థానంలో కొత్త మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది నీటి కోసం తాము పడుతున్న ఇబ్బందిని గ్రహించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మా గ్రామంలో నీటి సమస్య లేకుండా చేశారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు రామచంద్ర పుటాల శివ యాదవ్ చెన్నకేశవరెడ్డి సిద్దారెడ్డి ఓబుళరెడ్డి వెంకారెడ్డి, బ్రహ్మ రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న చంద్రబాబు



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైర్):మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రూపకర్త ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ . పాల్గొన్నారు. అనంతరం టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు జనార్దన్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "మన చంద్రన్న 2" పుస్తకం మరియు చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రాసిన పాటల ఆవిష్కరణ కార్యక్రమంలో మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య , స్టేట్ కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు... ఆయన ఒక విజనరీ లీడర్. సమాచార సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేసి, పరిపాలనలో టెక్నాలజీని ప్రవేశపెట్టి, ప్రజలకు సేవలు సులభంగా అందేలా చేసిన మార్గదర్శి నాయకుడు.

సంక్షోభాల సమయంలో కూడా ధైర్యంగా నిలబడి, ప్రజల కోసం నిరంతరం కృషి చేసే నిత్య కృషీవలుడు చంద్రబాబు . ఆయన జీవితం కష్టపడి సాధించాలనే తపన ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప స్ఫూర్తి.

రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం పట్ల కూడా ఆయనకు సమాన ప్రాధాన్యం ఉంది. యువతకు ఉద్యోగ కల్పన కోసం పరిశ్రమలను ఆకర్షించడం, భారీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడం ద్వారా కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను బలోపేతం చేసి, ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దుతూ, ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధం చేస్తున్నారు. స్టార్టప్‌లకు ప్రోత్సాహం ఇవ్వడం, ఐటీ, తయారీ, సేవా రంగాలలో విస్తృత అవకాశాలను సృష్టించడం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కూడా పెంచుతున్నారు.


అదేవిధంగా, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న అవకాశాల అంతరాన్ని తగ్గిస్తూ, ప్రతి యువకుడికి తన ప్రతిభను నిరూపించుకునే వేదిక కల్పించడం ఆయన లక్ష్యం. మహిళల ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తూ, కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి కృషి చేస్తున్నారు. ఈ విధంగా, ఉద్యోగ కల్పనను కేవలం సంఖ్యల పరంగా కాకుండా, స్థిరమైన గౌరవప్రదమైన జీవనోపాధిగా మార్చేందుకు ఆయన తీసుకుంటున్న చర్యలు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయి.

పేద ప్రజల కోసం ప్రారంభించిన అన్న క్యాంటీన్లు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందిస్తూ సామాన్యుల జీవనానికి భరోసా ఇస్తున్నాయి.

రైతులకు ఆర్థిక భరోసా, మహిళలకు సాధికారత, విద్యార్థులకు విద్యా సహాయం---ప్రతి వర్గాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా "సూపర్ సిక్స్" పథకాలు ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి నేరుగా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇవి ప్రజల జీవితాల్లో నూతన ఆశలు నింపుతున్నాయి.

ఈ శుభ సందర్భంగా, మనందరం కలిసి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఆయురారోగ్యాలతో, సంతోషసమృద్ధులతో నిండు నూరేళ్లు జీవించి, ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి గొడుగులు పంపిణీ



తెనాలి (జర్నలిస్ట్ ఫైల్):జంగిలి శ్రీనివాసరావు అనూష ఎన్నారై దంపతులు వితరణతో సోమవారం, బోస్ రోడ్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్లో,అన్నదాత సుఖీభవ వేసవి చలివేంద్రం వద్ద,తెనాలి ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి గొడుగులు పంపిణీ చేసారు. అదేవిధంగా, 13వ వార్డు పారిశుధ్య కార్మికులకు పాదరక్షలు పంపిణీ చేసారు.

మండు వేసవిలో గొడుగులు, పాదరక్షలు పంపిణీ చేయడం అభినందనీయమని ట్రాఫిక్ సి ఐ బ్రహ్మయ్య అన్నదాత సుఖీభవ సంస్థద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు

ఈ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ సభ్యులు కుర్రా శ్రీనివాసరావు, గుడికందుల అర్జున్ రావు, దూబా సందీప్, ఓగిబోయిన శ్రీనివాసరావు, ధూళిపూడి శ్రీరామ మూర్తి, బేతాళ బాబురావు, కొత్తగొర్ల శ్రీనివాసరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మహా ధర్నా కార్యక్రమంలో దమ్మపేట యూత్ కాంగ్రెస్ నాయకులు



**దమ్మపేట, ఏప్రిల్ 20(జర్నలిస్ట్ ఫైల్) :** శనివారం తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేశ ప్రజల ఆవేదన యూత్ కాంగ్రెస్ మహా



ధర్నా కార్యక్రమం హైదరాబాద్ మహా నగరంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద పాల్గొనడం జరిగింది.ఈ మహా ధర్నా ముఖ్య ఉద్దేశ్యం ఇండో-యూయస్ ట్రేడ్ డీల్ ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని యూత్ కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా భారత వ్యవసాయ మార్కెట్ కుప్పకూలిందని, పాడి రంగాన్ని విదేశీ సంస్థలకు విక్రయించడం జరిగింది.స్థానిక పరిశ్రమలు మరియు ఎంఎస్ఎంఈలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుంది.అదేవిధంగా ఈ ఇండో అమెరికన్ ట్రేడింగ్ విధానం ద్వారా 140 కోట్ల భారతీయుల సమాచారం అమ్మేయడం జరుగుతుంది.ప్రధాని మోడీ ట్రంప్ తో రాజీపడి సుమారు 50 లక్షల కోట్ల రూపాయల ఒప్పందానికి కుట్ర పన్ని అదానీ, అంబానీలకు మేలు చేస్తూ, భారతదేశ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నా బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రైతుల పక్షపాతి అయినా కాంగ్రెస్ పార్టీ నీ కేంద్రంలో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, దమ్మపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్, చంద్రుగొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నంశెట్టి మహేష్, ములకలపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడిమే వంశీ, వీరాజు, వెంకటేష్, జితేంద్ర,నాగ ప్రశాంత్,శివ, వెంకీ నాయుడు తదీతరులు పాల్గొన్నారు.

# 315 మంది మందుబాబులపై కేసులు



**సైబరాబాద్ (జర్నలిస్ట్ ఫైల్) :** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మొత్తం 315 మందిపై కేసులు నమోదయ్యాయని సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ తెలిపారు. వీరిలో అత్యధికంగా 268 ద్విచక్ర వాహనదారులు ఉన్నారు. 11మందిలో అత్యధిక మోతాదులో మద్యంఅనవాళ్లు గుర్తించారు. పట్టుబడిన వారందరినీ కోర్టులో హాజరుపర్చనున్నట్లు పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత-2023లోని సెక్షన్ 105 కింద దోషపూరిత హత్యగా పరిగణించి, గరిష్టంగా 10 ఏళ్ల జైలు శిక్ష మరియు జరిమానా విధిస్తామని పోలీసులు ఈ సందర్భంగా తీవ్రంగా హెచ్చరించారు. కాగా, గత వారం కోర్టులో పరిష్కరించబడిన 120 కేసుల్లో ఒకరికి జరిమానా, మిగిలిన 119 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ విధించబడ్డాయని ట్రాఫిక్ అధికారులు స్పష్టం చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**రామమందిరం ఏరియా ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ ఫైల్) :** మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో జరగనున్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు.శనివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈనెల 20 కాటారం ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల ముఖ్య నాయకులు, అలాగే అంతర్గాం, పాలకుర్తి మండలాల కీలక నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం పర్యటన రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన కార్యక్రమమని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి సభను ఘన విజయవంతం చేయాలని సూచించారు. అధిక సంఖ్యలో ప్రజలను సమీకరించి, సభ విజయానికి కృషి చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.సభ విజయవంతం ద్వారా ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించేలా చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

# 9వ రోజు దీక్షలో మహిళల ఆర్తనాదాలు



**రామమందిరం ఏరియా ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ ఫైల్) :** గోదావరిఖనిమున్సిపల్ కార్యాలయం సమీపంలోని మంద కొమరమ్మ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా మహిళా నాయకురాలు అంబాల అర్చన మాట్లాడుతూ, నివాసానికి ఇల్లు లేక, జీవనోపాధికి రోజువారీ కూలిపై ఆధారపడుతున్న తమలాంటి పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఇండ్ల కిరాయిలు చెల్లించలేక, పిల్లల పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి, అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మంద రవికుమార్, రసపెల్లి రవికుమార్, కన్నూరి ధర్మేందర్, పల్లె బాపు మాదిగ, కాసిపేట సదానందం మాదిగ, కాజీపేట రాజయ్య, మైస రవీందర్, మడిపల్లి దశరథం, మారుమూల కుమార్, మాతంగి కుమార్, కల్వల ప్రదీప్, అంబాల రాజ్‌కుమార్, రెంటాల రాధా, కనకం సుగుణ, రామంచ సరోజన, మైస సారమ్మ, రెంటాల సుజాత, అడ్డూరి అంజలి, మలుగూరి ప్రతిభ, రాచర్ల రాజేశం తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహనే రక్షణ

**-ముగిసిన ఎస్‌సీఎస్‌సీ 'దిల్‌సే' శిక్షణ కార్యక్రమం**







**సైబరాబాద్ (జర్నలిస్ట్ ఫైల్) :** సైబర్ నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటమే మొదటి మెట్టని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించిన 'దిల్‌సే' రెండ్రోజుల ట్రైన్-ది-ట్రైనర్ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలో సీపీ మాట్లాడుతూ నిత్యం మారుతున్న ఆర్థిక నేరాలు, సోషల్ మీడియా వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,శిక్షణ పొందిన వాలంటీర్లు సమాజంలో సైబర్ భద్రతా రాయబారులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్‌సీఎస్‌సీ సెక్రటరీ జనరల్ రమేష్ కాజా మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, ఎస్‌సీఎస్‌సీ ఒక విశిష్టమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనా అని కొనియాడారు. ఎస్‌సీఎస్‌సీ జాయింట్ సెక్రటరీ రఘు కన్నన్ నేతృత్వంలో జరిగిన ఈ శిక్షణలో డీసీపీ సాయి మనోహర్, సీఈఓ నవేద్ ఖాన్, భానుమూర్తి, కృష్ణవేణి తదితరులు ఆర్థిక మోసాలు, ఏఐ సేఫ్టీ, డీప్ ఫేక్స్, సైబర్ చట్టాలు, 1930 హెల్ప్‌లైన్ తదితర కీలక అంశాలపై వాలంటీర్లకు ప్రాక్టికల్ సెషన్స్ నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాలంటీర్లను సత్కరించి, పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# "లైసెన్స్ లేని వేగం... మైనర్ల చేతుల్లో మృత్యు చక్రం!"



**రాయికల్, (జర్నలిస్ట్ ఫైల్) :** ఇటీవలి కాలంలో పదవతరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు వాహనాలను నడపడం ఒక సాధారణ దృశ్యంగా మారుతోంది. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, సమాజంలో పెరుగుతున్న పోటీ భావన, "ఇతరులు చేస్తున్నారు కదా"అనే మనస్తత్వం-ఇవి అన్నీ కలిసి మైనర్లను రోడ్లపైకి నెట్టేస్తున్నాయి.కానీ ఈ చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు కారణమవుతోంది.ట్రాఫిక్ నియమాలు ఏమిటో తెలియకుండానే,వేగం మీద మోజుతో,మొబైల్ ఫోన్ వినియోగంతో వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా హెల్మెట్ లేకుండా బైకులు నడపడం, సిగ్నల్స్‌ను పట్టించుకోకపోవడం, ఓవర్ స్పీడ్-ఇవి ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. పోలీసు శాఖ తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా, వాటి ప్రభావం తక్కువగానే కనిపిస్తోంది. మైనర్ల చేతుల్లో వాహనాలు ప్రమాదాలకు ప్రధాన హేతువులుగా నిలుస్తున్నాయి. ప్రతి సంవత్సరం అనేక మంది యువకులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది కేవలం ఒక కుటుంబానికి కాదు, సమాజానికే పెద్ద నష్టం.ఇక్కడ తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. పిల్లలు అడిగారని వాహనాలు ఇవ్వడం కంటే, వారి భద్రతను ముందుగా ఆలోచించాలి. లైసెన్స్ వచ్చే వరకు వాహనం ఇవ్వకూడదనే బాధ్యత తల్లిదండ్రులదే. అలాగే పాఠశాలలు, కళాశాలలు కూడా విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచాలి.ప్రభుత్వం కూడా కఠిన చర్యలు తీసుకోవాలి. మైనర్ల చేతిలో వాహనాలు ఉంటే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం, అవగాహన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం అవసరం. జాగ్రత్తగా ఉంటేనే జీవితం సురక్షితం.వేగం కాదు, బాధ్యతే మనల్ని గమ్యానికి చేర్చుతుంది.

# జగిత్యాల జైత్రయాత్రను విజయవంతం చేద్దాం

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి, ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాలలో రేపు జరగబోయే కేసీఆర్ గారి సభను విజయవంతం చేద్దామని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు వారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు, తెలంగాణ ఉద్యమ నేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు రేపు సాయంత్రం జగిత్యాలలో నిర్వహించబడే ప్రజా సభకు,పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన భారత రాష్ట్ర సమితి (BRS) పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు, మహిళలు, అభిమానులు అందరూ భారీగా హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జగిత్యాలలో జరిగే ఈ సభను విజయవంతం చేసి, దాన్ని "జగిత్యాల జైత్రయాత్ర"గా మార్చాలని, రాబోయే ఎన్నికల సంగ్రామానికి ఇది నాంది కావాలని ఆయన పేర్కొన్నారు.అదే రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటారంలో సభ ఏర్పాటు చేయడం శోచనీయమని ఆయన విమర్శించారు. ఒకే రోజు పూర్వ కరీంనగర్ జిల్లాలో రెండు సభలు నిర్వహించడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు. ప్రజలకు వాస్తవాలు చేరనీయకుండా తప్పుడు ప్రచారం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, అనేక హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని, ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. మళ్లీ అదే విధంగా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమే ఈ సభల ద్వారా జరుగుతోందని అన్నారు.తెలంగాణ ప్రజలు నిజం-అబద్ధం తేడాను ఇప్పటికే గ్రహించారని, బి. ఆర్. ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున జగిత్యాల సభకు తరలివచ్చి తమ ఐక్యతను చాటాలని, కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు, మోసపు హామీలను బహిర్గతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ విలేకరుల సమావేశంలో పెద్దపల్లి బి. ఆర్. ఎస్ పట్టణ మండల నాయకులు హాజరయ్యారు.

# మృతుల కుటుంబాలకు గోవర్ధన్ రెడ్డి భరోసా- బాధిత కుటుంబాలకుఆర్థిక సాయం అందజేత





**(జర్నలిస్ట్ ఫైల్) :** గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి నాగమణి, ఆలకుంట ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాలను ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చాకలి ప్రకాష్, శ్రీనివాస్, దయానంద్, తలారి దయానంద్, రవి, లక్ష్మణ్, రాజు, గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొని మృతుల కుటుంబాలకు తమ సానుభూతిని తెలియజేశారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన - బీజేపీ నాయకులు.



**పెద్దపల్లి, ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ ఫైల్) :** నిన్న పార్లమెంట్‌లో నారీ శక్తి మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడానికి నిరసిస్తూ, ఆదివారం రోజున పెద్దపల్లి పట్టణ కేంద్రంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్,రాహుల్ గాంధీ యొక్క దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యంలో ఇదొక చీకటి రోజు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు 33% రిజర్వేషన్లతో మహిళా నేతృత్వంలో అభివృద్ధికి బాటలు వేస్తుంటే కాంగ్రెస్ మరియు ఇండి కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకొని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయి కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే ఇందిరాగాంధీ, సోనియా గాంధీ,ప్రియాంక గాంధీలు మాత్రమే డిలిమిటేషన్ సాకుతో ఎక్కడ మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టి బిజెపికి ఎక్కడ క్రెడిట్ ఇస్తారు అన్న అక్కసుతో ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం రానున్న ఎన్నికల్లో మహిళలందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, మహంత కృష్ణ, ఒల్లె తిరుపతి, ఎర్రోళ్ళ శ్రీకాంత్, ఉప్పు కిరణ్, వెన్నంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిలు గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, మామిడి ఉమేష్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్, శివయ్య, గాదసి సతీష్, పోగుల రాజు,పూదరి హరీష్, రాజేష్,కుక్క అంజి, ఆనందరావు, బొడ్డుపల్లి సంపత్, అంజి, వేణు, ఆవుల శ్రీనివాస్, రమ, శిరిషా, లక్ష్మి, సంధ్య ,తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల హుడా కాలనీలో వసతుల కల్పనకు ప్రాధాన్యం



**శేరిలింగంపల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** నల్లగండ్ల హుడా కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హామీ ఇచ్చారు. కాలనీ వాసులు ఆదివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయనకు స్థానికులు భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, మంచినీటి కనెక్షన్లు, విద్యుత్, హౌస్ ట్యాక్స్ సమస్యలతో పాటు రాక్ గార్డెన్ అభివృద్ధి, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు చేయాలని విన్నవించారు. దీనిపై స్పందించిన గంగాధర్ రెడ్డి వెంటనే అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే తన లక్ష్యమని, యువత కోసం స్పోర్ట్స్ థీమ్ పార్కును అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హనుమంతు నాయక్, జలంధర్ రెడ్డి, అజయ్ కుమార్, భార్గవ్, కృష్ణ మూర్తి, శ్రీధర్, సీత రామ్ బాబు, దొరబాబు, వసంత కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు చేయూతగా వాసవి ఆలయానికి స్టీల్ సామగ్రి విరాళం



**రాయికల్, ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ ఫైల్) :** రాయికల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంకు ఇటిక్యాల వాస్తవ్యులు, కీర్తిశేషులు చౌడారపు భూమయ్య - కిష్టాబాయి జ్ఞాపకార్థం వారి మనుమలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టీల్ సామగ్రిని విరాళంగా అందజేశారు. దేవాలయంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత చర్యలను ప్రోత్సహించేందుకు 100 స్టీల్ ప్లేట్లు , 50 స్టీల్ గ్లాసులు, 3 స్టీల్ టేబుళ్లు,1 బీరువాను సమర్పించారు.ఈ సందర్భంగా చౌడారపు రాజు-గంగాభవాని, చౌడారపు శ్రీధర్-అపర్ణ, చౌడారపు చంద్రశేఖర్-శ్వేత, చౌడారపు కిరణ్-పావని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, సమాజ సేవతో పాటు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు.దేవాలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించి, వారి సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ఘనంగా 'పాయిలా బోయిశాఖ్' వేడుకలు



**శేరిలింగంపల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** శిల్పారామంలో ఉత్తరన్ బంగియా సమాజం ఆధ్వర్యంలో బెంగాలీ నూతన సంవత్సర పండుగ 'పొయిలా బోయిశాఖ్'ను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బెంగాలీ జానపద సంగీతంతో పాటు రవీంద్ర సంగీత్, రవీంద్ర నృత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. అలాగే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బెంగాల్ స్ట్రీట్ ఫుడ్, స్వీట్లు, బెంగాలీ చేనేత, హస్తకళా ఉత్పత్తుల స్టాళ్లు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వీసీ, ఎండీ, ఐఎఫ్ఎస్ అధికారిణి డాక్టర్ సోనిబాలా దేవి ముఖ్య అతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.

## జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



ఖమ్మం, ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ ఫైల్) : స్థానిక జూబ్లీ క్లబ్ దగ్గర జూబ్లీ ఆఫీసర్ క్లబ్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఏలూరు శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జూబ్లీ ఆఫీసర్ క్లబ్ ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో తీసుకువచ్చి పేద ప్రజలకు ఖమ్మం నగర ప్రజలకు ఇలాంటి సహాయం చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీ క్లబ్ సెక్రటరీ మోత్కూరు నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ గంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఈసీ మెంబర్స్ వేములపల్లి శ్రీకాంత్, కోట్ల ప్రభాకర్, ఏపూరి రామచంద్రరావు, జూబ్లీ క్లబ్ ఆఫీసర్స్ సిబ్బంది, కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రైతులు ఆందోళన చెందవద్దు చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**నస్తూరుపల్లిలో సీఎం సభను విజయవంతం చేయాలి**

**ఏఎంసి చైర్మన్ కుదుదుల వెంకన్న**



మంథని, ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ ఫైల్) : రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న స్పష్టం చేశారు. ఆదివారం మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వెంకన్న కొనియాడారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంత్రి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కలెక్టర్ ఆధ్వర్యంలో కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లుల వద్ద తరుగు పేరుతో జరిగిన దోపిడీకి ఈ ప్రభుత్వం అడ్డుకట్ట వేసిందని, మిల్లుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుంటే, ఓర్వలేక ప్రతిపక్షాలు అర్థం లేని విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం పెట్టుబడి సహాయం, రైతు బీమా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. సోమవారం కాటారం మండలం నస్తూరి పల్లిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు మంథని నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, హమాలీలు, మహిళ నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ లు మంథని సదానందం, కనబోయిన ఓదెలు, ఎండీ అంకుస్, రేగళ్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, రావికంటి వెంకటేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి భనయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మబ్బు తిరుపతి, గొల్లపల్లి శ్రీనివాస్, అక్కపాక సదయ్య, రైతులు శీలం సత్య నారాయణ రెడ్డి, బొట్ల సత్తయ్య, శీలం రాజిరెడ్డి, బొడ్డు రాధా, బండెల శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కవితక్క నూతన రాజకీయ ప్రస్థానం దిగ్విజయం కావాలని ఉమామహేశ్వరంలో ప్రత్యేక పూజలు

**తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి**



(జర్నలిస్ట్ ఫైల్) మహేశ్వరం ఏప్రిల్ 20 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంకి చెందిన కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, తెలంగాణ ఆడబిడ్డ కవితక్క ఈనెల 25వ తేదీన మేడ్చల్ వేదికగా ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ ప్రజల ఆశీస్సులతో ప్రజాదరణ పొందాలని కోరుతూ, శ్రీశైలానికి ఉత్తర ద్వారంగా భాసించే ప్రసిద్ధ శైవక్షేత్రం నాగర్‌కర్నూల్ జిల్లా నలమల్ల పర్వతశ్రేణులలో ని ఉమా మహేశ్వరంలో ఆదివారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రంగారెడ్డి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయకిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. స్వామివారిని దర్శించుకుని, కవితక్క చేపట్టబోయే ఈ చారిత్రాత్మక నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో నవ శకానికి నాంది పలకాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ: "తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని విశ్వవ్యాప్తం చేసిన కవితక్క ఇప్పుడు ప్రజల పక్షాన పోరాడేందుకు రాజకీయాల్లోకి రావడం హర్షించదగ్గ పరిణామం. అమె అడుగులు ప్రజల కోసం అమే ఆరాటం ప్రజాసేవ కోసం అమే ఆశయం రాష్ట్ర అభివృద్ధి కొసం అని వారు అన్నారు ఈనెల 25న మేడ్చల్ లోని శ్రీ అద్వయ కన్వెన్షన్ (మునీరాబాద్) వేదికగా జరగబోయే పార్టీ ప్రకటన ఒక చారిత్రక ఘట్టం కాబోతోంది. ఈ నూతన పార్టీకి ప్రజల మద్దతు మెండుగా ఉండాలని, రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ పార్టీ ముందుకు సాగాలని వారు ఉమామహేశ్వరుని వేడుకున్నాము." తెలంగాణ భవిష్యత్తు కోసం కవితక్క వేయబోయే ఈ ముందడుగును స్వాగతిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అభిమానులు, కార్యకర్తలు ఈ మహత్కార్యంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు



## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి



: జిల్లా కలెక్టర్ అంకిత్.:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ ఫైల్) : కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణీ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (జర్నలిస్ట్ ఫైల్) : జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఆదివారం వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు మరియు మీ సేవ కేంద్రాల మేనేజర్లతో గూగుల్ మీట్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధార్ ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు కల్పించినట్లుగానే ప్రతి రైతుకు 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడి) కేటాయించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టబడినట్లు తెలిపారు. భూమి కలిగిన ప్రతి రైతుకు సంబంధించిన భూ యాజమాన్య వివరాలు, వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రీ రూపొందించబడుతుందని చెప్పారు. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ రికార్డులను రైతుల ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడీ జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయడం ద్వారా ఎటువంటి కొత్త చట్టబద్ధ యాజమాన్య హక్కులు కల్పించబడవని స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రభుత్వ రికార్డులలో ఉన్న భూ వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం తదుపరి విడతల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.రాబోయే వర్షాకాలం సీజన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ, మొక్కజొన్న, పత్తి, ధాన్యం కొనుగోలు, యూరియా మరియు ఇతర ఎరువుల పంపిణీకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని స్పష్టం చేశారు.రైతులు తమ ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాస్‌బుక్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవచ్చని, లేక సమీప మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడీ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, మీసేవ కేంద్రాల వారు తమ పరిధిలోని ప్రతి రైతుకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## కేసీఆర్,కేటీఆర్ ని కలిసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఎర్రవల్లి, హైదరాబాద్, ఏప్రిల్ 20(జర్నలిస్ట్ ఫైల్): తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన జన్మదినం సందర్భంగా ఆదివారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి కేసీఆర్ ,కేటీఆర్ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ వారికి ధన్యవాదములు తెలిపారు. తనతో పాటు తనయుడు నయన్ రాజ్ పాల్గొన్నారు.

## 'సర్వజ్ఞ'లో ఘనంగా 'లిటిల్ స్టార్స్' గ్రాడ్యుయేషన్ డే



ఖమ్మం,ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ ఫైల్): ఖమ్మం నగరంలో గల వీడీవోస్ కాలనీనందు గల సర్వజ్ఞ స్కూల్‌లో ఆదివారం 'ప్రీ-ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వీడీవోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల ఈ కార్యక్రమానికి వేదికై కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధి పి. సంధ్యరాణి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీరితో పాటు సర్వజ్ఞ విద్యా సంస్థల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పి. సంధ్యరాణి మాట్లాడుతూ అమెరికా, ఇండియా విద్యా విధానాల మధ్య తేడాలను వివరించారు. విద్యార్థులు స్వయం ప్రతిపత్తితో ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, చదువుతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. బేసిక్ ఎడ్యుకేషన్ అనేది ఒక చక్కని విలువలు తెలిపేది ఈ స్థాయినుంచే పిల్లల భవిష్యత్తు అనేది ఆదారపడి ఉంటుందని చక్కగా తెలిపారు. 'సర్వజ్ఞ' విద్యాసంస్థలు విద్యారంగంలో విశేష అనుభవం కలిగిన అధ్యాపకులచే మొదలయి నేడు కాలేజీ స్థాయివరకు ఎదగడం ఖమ్మం పట్టణంలో ఎంతో గర్వకారణం అని కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిరంతరం గమనించాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ, లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని చేరుకోవడానికి కృషి చేయాలని సందేశమిచ్చారు. ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ చదువే అతిపెద్ద ఆస్తి అని, చిన్న వయస్సు నుండే సరైన విద్యను అందించడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోగలరని తెలిపారు. సర్వజ్ఞ స్కూల్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని, ఉత్తమమైన విద్యను అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.డైరెక్టర్ ఆర్. వి. నీలిమ ప్రసంగిస్తూ విద్యార్థుల ఎదుగుదలను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, ఇతర ప్రదర్శనలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. చివరగా ఈ వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బందికి సర్వజ్ఞ స్కూల్ యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా వాసిరెడ్డి సాంబశివరావు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ ఫైల్) : కాంగ్రెస్ పార్టీకి పెట్టింది పేరు ఆ కుటుంబం, ఆ ఇంటి నుండి రెండు తరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారు. అందుకు మరొక అడుగు ముందుకు వేస్తూ మూడో తరం నాయకుడు వాసిరెడ్డి సాంబశివరావు కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడానికి ముందుకు వచ్చాడు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రకటించిన జిల్లా కమిటీలో సాంబశివరావు నీ జిల్లా కార్యదర్శిగా ప్రకటించింది. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీకి పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపాడు. వాసిరెడ్డి నియమకం పట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు వాసిరెడ్డి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు....



## ప్రధాన డ్రైనేజీ పూడిక పనులు ప్రారంభం

**- ప్రజలు సహకారం అందించాలి**

**- వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మురలీకృష్ణ**



వైరా, (జర్నలిస్ట్ ఫైల్) : వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన సమస్య అయిన డ్రైనేజీ సమస్యకు సంబంధించి ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యను ఆదివారం ఆ సమస్య పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ,వార్డు కౌన్సిలర్లు కట్టా కృష్ణార్జునరావు స్వరూప రాణి,మాదినేని సునీత ప్రసాద్, మున్సిపల్ శానిటేషన్ అధికారి వీరన్న తో కలిసి ఠాగూర్ విద్యాలయం సమీపంలోని ప్రధాన డ్రైనేజీ పూడికతీత పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా మాట్లాడుతూ వైరాలో ప్రధానమైన డ్రైనేజీ ఇది,ఈ డ్రైనేజీకి మున్సిపాలిటీ పరిధిలోని 2,3,4,5,6,9,12,13,14, వార్డులలో నీరు ప్రధానంగా ఈ డ్రైనేజీ నుంచే వెళ్లి సోమవారం నల్లచెరువు వద్ద ఉన్న వాగులో కలవడం జరుగుతూ ఉంది ,గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన డ్రైనేజీ ఆక్రమణకు గురి కావడంతో పాటు పూర్తిగా పిచ్చి మొక్కలతో నీరు పోవడానికి అనుకూలంగా లేకుండా ఉన్నదని ,ఈ సమస్యను పరిష్కరించాలని ఒక దృఢ సంకల్పంతో కౌన్సిల్ సభ్యుల సూచనల మేరకు మేజర్ డ్రైనేజి పూడిక తీసి ,ఆక్రముల నుంచి కాపాడి వర్షాలు కురిసినప్పుడు వైరాలోని వర్షపు 12 ,6 వార్డులలో నీరు ప్రవహించకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని ఒక ఆలోచనతో ప్రధాన డ్రైనేజీ లో పూడికతీత పనులను ప్రారంభించడం జరిగింది, ప్రజలు కూడా ఈ పనులకు సహకరించి మునిసిపాలిటీలో ప్రధాన డ్రైనేజీ వల్ల ప్రజలకు వర్షాలు వచ్చినప్పుడు వరద ప్రభావం తలగకుండా ఉండాలని ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. త్వరలోనే ఈ డ్రైనేజి ను పూర్తిస్థాయిలో వాడకలోకి తీసుకురావడం జరుగుతుంది ,అదేవిధంగా వరసిద్ధి వినాయకుడి గుడి వద్ద నుండి ఠాగూర్ విద్యాలయం వద్ద వరకు ఉన్న మేజర్ డ్రైనేజీ ని కూడా పూర్తిస్థాయిలో వాడకలోకు తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాదినేని దుర్గాప్రసాద్, లగడపాటి ప్రభాకర్ రావు, మున్సిపల్ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి మై వాయిస్ సంఘం సహకారంతో ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం కోసం 250 దరఖాస్తులను స్వీకరణ



మేడ్చల్, ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ ఫైల్) : మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో మీ సమస్య మాటిపరిష్కారం కార్యక్రమంను మేడ్చల్ నియోజకవర్గం శామీర్పేట్ డివిజన్ బొమ్మరాశిపేట్ లో నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామ ప్రజల సమస్యల పై వినతులు తిసుకొని ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం కోసం 250 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు.

సమస్యలు వికలాంగులు,వృద్ధుల పెన్షన్ సమస్యలు,రోడ్లు డ్రైనేజీల సమస్యలు,వీధి లైట్స్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకంను మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రజలందరికి ఉచితంగా అందిస్తున్న మహిళా శక్తి మై వాయిస్ సంఘం అన్నారు.

ఈ కార్యక్రమంలో రమేష్ అంబటి మహిళా శక్తి ట్రెజరర్,బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ కె.సత్యనారాయణ,ఆంజనేయులు ముదిరాజ్, విరసగారి బాలేష్,ఆర్.మురళీ, గ్రామ పెద్దలు శ్రీకాంత్,దయాకర్ రెడ్డి,శాదుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల రాజధాని అమరావతి అన్ని విధాలుగా అభివృద్ధి చెందడానికి, విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళుతున్న చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ కుద్దూస్ పేర్కొన్నారు. స్థానిక రామలింగేశ్వరపేటలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు కోలాహల వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కుద్దూస్ కట్ చేసి అభిమానులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. కుదూస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతను వివరించారు. బిసి సంఘ నాయకులు జొన్నాదుల మహేష్ మాట్లాడుతూ నిర్దిష్టమైన కార్యచరణతో అంచలంచలుగా, రాజకీయ రంగాన ఎదిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమదైనవిజన్ తో రాష్ట్ర అభివృద్ధికి, నవ యువకుడిలో శ్రమిస్తున్నారని, ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఈదర వెంకట పూర్ణచంద్, ముళ్ళపూడి వెంకట్, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కుదరవల్లి శ్రీనివాసరావు, వసంతం అశోక్ వర్ధన్, బోయపాటి అరుణ, దివి అనిత, అన్నం పిన్నారు. పార్టీలోని వివిధ స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం పలు వార్డులలో, ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, మజ్జిగ పంపిణీ సేవలు నిర్వహించారు. శివాజీ చౌక్ లో, మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం సీనియర్ నాయకులు గుమ్మడి రమేష్ ఆధ్వర్యంలో, భారీ కేక్ కట్ చేసి, అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని పట్టణ పార్టీ అధ్యక్షులు మహ్మద్ కుద్దూస్ ప్రారంభించారు. పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలకు ఏర్పాట్ల పరిశీలన



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు ఈనెల 23 నుంచి 28 వ తేదీ వరకు జరుగు శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆరాధన మహోత్సవాల సందర్భంగా సోమవారం మండల తహసిల్దార్ కార్తీక్, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి మేనేజర్ ఈశ్వరాచారి లు ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. చెక్ పోస్టులు బస్ స్టాప్ లు తెలుగు గంగ దగ్గర ఉన్న మత్స్యశాఖ కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, దేవాదాయ శాఖ,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** నియోజకవర్గంలోని కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఆరుగురు సభ్యులను అరెస్టేసినట్లు, డీఎస్పీ దీ. జనార్ధన రావు పేర్కొన్నారు. తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో డీఎస్పీ బి. జనార్ధనరావు మాట్లాడుతూ మొత్తం 15 మందిలో, ఇద్దరు ప్రధాన నిర్వాహకులతో పాటు మరో నలుగురిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ. 10,000 నగదు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, బ్యాంక్ ఖాతాల్లోని రూ. 3.61 లక్షలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి పరారీలో ఉండగా, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నామని తెలిపారు. ఈకేసులో తొమ్మిది మందిని ముద్దాయిలుగా చేర్చినట్టు వెల్లడించారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన వ్యక్తి ఈ బెట్టింగ్ యాప్ సూత్రధారి గా తెలిపారు. అత్తోట గ్రామానికి చెందిన శంతన్ కుమార్, ఉమామహేశ్వరరావు కు ఈ యాప్ పంపి బెట్టింగ్ నిర్వాహకుడిగా గుర్తించామని అన్నారు. మిగిలిన ముగ్గురిని త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ జనార్ధనరావు హెచ్చరించారు. మీడియా సమావేశంలో తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్, ఎస్ఐ ఆనంద్, కొల్లిపర ఎస్సై ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# నమ్మకానికి నిలువెత్తు రూపం సీఎం చంద్రబాబు

- సీబీఎన్‌పై నమ్మకంతోనే వేల ఎకరాల భూములిచ్చిన రైతులు
- రాష్ట్ర అభివృద్ధికి అలుపెరగని శ్రామికులు
- అన్న క్యాంటీన్ లో భోజనం చేసిన ఎమ్మెల్యే నసీర్
- కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైర్):** నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం సీఎం నారా చంద్రబాబు నాయుడు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ ఐలాండ్ వద్ద భారీ కేక్ కట్ చేసి అందిరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ లో కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ భోజనం చేశారు. అక్కడకు భోజనానికి వచ్చిన ప్రజలతో అన్న క్యాంటీన్ సేవల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మనసులు గెలిచిన మహర్షి సీఎం నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే నసీర్ కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, సంక్షేమ విధాత అని చెప్పారు. విభజన కారణంగా ఆంధ్ర రాష్ట్రం కష్ట కాలంలో ఉన్నప్పుడు నేనున్నానంటూ రాష్ట్ర భవిష్యత్తును తన భుజస్కంధాలపై నిలుపుకొని అహర్నిశలు కృషి చేస్తోన్న విజనరీ లీడర్ సీఎం నారా చంద్రబాబునాయుడు అని చెప్పారు. రాష్ట్రానికి రెండు కళ్లుగా భావించే అమరావతి, పోలవరం నిర్మాణానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని తెలిపారు. పార్టీ ఎన్ని ఒడిదుకులు ఎదుర్కొన్నా తన గుండె నిబ్బరంతో నిలబడి అధికారంలోకి తీసుకొచ్చిన గొప్ప నాయకులని అన్నారు. అలాంటి నాయకునిపై నమ్మకంతో తమకు ఆధారమైన సుమారు 40 వేల ఎకరాలకుపైగా పంట భూములను సైతం అమరావతి రాష్ట్ర రాజధాని నిర్మాణానికి రైతులు అందించారని తెలిపారు. ఇది కేవలం రైతుల త్యాగమే కాదని, సీఎం నారా చంద్రబాబునాయుడుపైరైతులకు ఉన్న అంచలంచలమైన విశ్వాసమని అన్నారు. నారా చంద్రబాబులాంటి నాయకులు రాష్ట్ర ప్రజలకు దొరకడం గొప్ప అదృష్టమని చెప్పారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# అన్నా క్యాంటిన్ల వద్ద తెలుగుతమ్ముళ్ళ సందడి

- సిబిఎన్ నిండునూరేళ్ళు వర్ధిల్లాలి
- నారా భువనేశ్వరీ వితరణకు జేజేలు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** విజనరీ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని, ఆయన సతీమణి నారా భువనేశ్వరి రాష్ట్రంలోని అన్నా క్యాంటీన్లలో, 76లక్షలతొ, ఉచిత భోజన వసతిని కల్పించడం హర్షణీయమని నియోజకవర్గ తెలుగయువత అధ్యక్షులు కోగంటి రోహిత్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గ తెలుగు యువత తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాల సమీపంలో గల, అన్నా క్యాంటీన్ ప్రాంగణంలో తెలుగుదేశం శ్రేణులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచితంగా ఏర్పాటు చేసిన అన్నదాన సేవలను పర్యవేక్షించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు మహిళ నాయకులు, వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తు,సి ఎమ్ కు జన్మదిన శుభాగకాంక్షలు తెలిపారు. నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు కోగంటి రోహిత్ మాట్లాడుతూ విజన్ 20 20 పేరుతో ఐటీ రంగాన్ని హైదరాబాదులో అభివృద్ధి చేసి, తెలుగు జాతిఖ్యాతిని ప్రపంచ పటంలో చూపిన, విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, 20 47 విధానంతొ, రాష్ట్రంలొ అమరావతి అభివృద్ధికి, పోలవరం పూర్తి చేయడానికి నిరంతరంగా శ్రమిస్తున్నారని, నిండు నూరేళ్లు ఆరోగ్యంతో వర్ధిల్లాలని, తెలుగు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. క్యాంటీన్లో అన్నదాన సేవలు నిర్వహించారు. అన్నదాత సుఖీభవ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా బస్టాండ్, మార్కెట్ సెంటర్ అన్నా క్యాంటిన్నలొ అన్నదాన సేవలను పార్టీ సీనియర్ నాయకులు పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఈదర పూర్ణ చంద్ ఆధ్వర్యంలొ బస్టాండ్ వద్దగల అన్నాక్యాంటిన్ లొ, భారీ కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డెబ్బై ఆరు వసంతాలు నిండిన ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ గోల్ చేరుకునే విషయంలొ నవయువకులకు ఆదర్శమని, అమరావతి అభివృద్ధిలొ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు, రాష్ట్ర భవితకు శ్రీరామ రక్ష అని అన్నారు. పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంగళగిరిలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో ఎర్రబాలెం గ్రామంలో చేతివృత్తిదారులకు వెల్డింగ్ మిషన్ల పంపిణీ చేయడంతో పాటు, పేదలకు చీరలు పంపిణీ, చలివేంద్రాల ప్రారంభం, భారీ ర్యాలీలు నిర్వహించడం విశేషంగా నిలిచాయి.

ఎర్రబాలెం గ్రామంలో చేతివృత్తిదారులైన షేక్ అబ్దుల్ రజాక్, షేక్ జహంగీర్ బాషా, షేక్ జానీ బాషా, చిల్లపల్లి నాగ దుర్గారావు, షేక్ ఇస్మాయిల్‌లకు మొత్తం ఐదు వెల్డింగ్ మిషన్లను కూటమి నాయకులు అందజేశారు. తమ అవసరాన్ని వెంటనే గుర్తించి సహాయం అందించిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మంత్రి లోకేష్ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జన్మదినం రోజున ఉపాధి సాధనాల పంపిణీ చేయడం ఆనందదాయకమని అన్నారు.



**ఆకుల జయసత్య ఆధ్వర్యంలో**

అదేవిధంగా, ఎర్రబాలెం గ్రామంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి గ్రామస్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఇక మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో కూడా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడిగా రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, రైతు–యువత సంక్షేమం వంటి రంగాల్లో ఆయన చూపిన దూరదృష్టి రాష్ట్ర ప్రగతికి దోహదపడిందని పేర్కొన్నారు. అనంతరం చంద్రబాబు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏళ్ల శివరామయ్య, మాదాల రమేష్, అన్నే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**చలివేంద్రాలు ప్రారంభం**

ఇక తాడేపల్లి మండలంలో కొమ్మారెడ్డి కిరణ్ (నాని) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, 76 కేజీల కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా 500 మంది పేదలకు చీరలు పంపిణీ చేయగా, మంత్రి లోకేష్ సేవా స్ఫూర్తితో ప్రాతూరు రోడ్డు, తాడేపల్లి అండర్‌పాస్, సీతానగరం, విజయవాడ క్లబ్ రోడ్డులో నాలుగు చలివేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడిగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన కృషి కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొల్లి సురేష్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## పేటలో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

- నలుగురి అరెస్ట్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** చిలకలూరిపేట: పట్టణంలోని ఎన్.ఆర్.టి సెంటర్ సమీపంలో గల సరళ నర్సింగ్ హోమ్ వీధిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యభిచార కేంద్రంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ముందస్తు సమాచారంతో, సోమవారం సాయంత్రం అర్బన్ సి.ఐ పి. రమేష్ తన సిబ్బందితో కలిసి ఒక ఇంటిపై దాడి నిర్వహించారు.

ఈ దాడిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ మహిళతో పాటు, విటుడు మరియు మరో ఇద్దరు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 3,650 నగదు మరియు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎంఎస్ఎస్ భవన్‌లో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ నందం అబద్దయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్ తదితర నాయకులు, కార్యకర్తల సమక్షంలో కట్ చేసి సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు కేక్ తినిపించుకుని ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు పడవల మహేష్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు టీడీపీ శ్రేణులకు పండుగ రోజు. ఆయన సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలి" అని ఆకాంక్షించారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే భావనతో పనిచేస్తూ తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గౌరవం తీసుకొచ్చిన మహానేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విభజిత ఆంధ్రప్రదేశ్ వరకు అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమేనని, 76 ఏళ్ల వయస్సులోనూ యువకుడిలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



- పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు వినుకొండ నియోజకవర్గంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మరియు స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం తన కార్యాలయంలో 20 మంది వీధి వ్యాపారులకు తోపుడు బండ్లను జీవీ అందజేశారు. చీఫ్ విప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవయవ దానం కార్యక్రమానికి కార్యకర్తలు, ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన ధీశాలి చంద్రబాబు అని కొనియాడారు. ఓటమి ఎదురైనప్పుడు కుంగిపోకుండా ప్రజా పక్షాన పోరాడి, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని తన అనుభవంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నిత్య కృషీవలుడు మన బాబుగారు అని పేర్కొన్నారు. 90వ దశకంలోనే ఐటీ రంగాన్ని తెచ్చి తెలుగువారిని ప్రపంచస్థాయిలో నిలబెట్టిన మేధావి ఆయనని, నేడు అమరావతి నిర్మాణంతో ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలుతో సంక్షేమ ఫలాలను ఇంటింటికీ అందిస్తున్నారని, వినుకొండ నియోజకవర్గ అభివృద్ధిపై బాబుకి ఉన్న ప్రత్యేక మమకారం వల్ల సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతున్నాయని వెల్లడించారు. నారా లోకేష్ నాయకత్వంలో యువతకు అండగా నిలుస్తున్న చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బి మఠం టీడీపీ కార్యాలయం లో సీఎం చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలు



**బ్రహ్మంగారి మఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు వేడుకలు సోమవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ వీర నారాయణ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పదం లో దూసుకుపోతుందని క్వాంటం సిటీ రాజధాని నిర్మాణం పోలవరం నిర్మాణం జరుగుతుందని ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో బి. మఠం ఎంపీపీ చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్ పూజ శివ యాదవ్, తిప్పన జయరామ నాయుడు, మేకల సుధాకర్ చిలమల నాగయ్య డాక్టర్ బాల గౌడ్ రెడ్లదిన్నె ఖాదరయ్య గంగరాజు ఇటుకుల ప్రసాద్ గౌడ్ ఓబుగాని రాజేష్ సురేంద్ర, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.


INK OF TRUTH

జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి

సర్క్యులేషన్ మేనేజర్

76 61 80 59 68


# వేసవి తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** వేసవి తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత పట్ల సంబంధిత అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 45 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రతీ శాఖలో నోడల్ అధికారిని నియమించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల, జిల్లా కార్యాలయాల్లోనూ చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జనకూడలి ప్రదేశాల్లోనూ, ఇతర అవసరమైన ప్రాంతాల్లో చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.



**తాగు నీటి ఎద్దడి తలెత్తరాదు**

తాగు నీటి ఎద్దడి ఏ గ్రామంలోను తలెత్తరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో తాగునీటి సమస్య ఏర్పడే గ్రామాలు గుర్తించాలని, అటువంటి గ్రామాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బోర్లను 24 గంటలలో మరమ్మతులు పూర్తి చేయుటకు అవసరమైన విడి పరికరాలు సిద్ధంగా పెట్టాలని ఆదేశించారు. పశువులకు, వీధి కుక్కలకు కూడా తాగునీటిని లభ్యంగా ఉంచాలని సూచించారు. తాగు నీటి నాణ్యత పరీక్షలు ప్రతీ రోజూ చేయాలని ఆదేశించారు. అతిసార కేసులు తలెత్తితే మున్సిపల్ కమిషనర్ లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు బాధ్యత వహిస్తారని చెప్పారు. పైపు లైన్ల ద్వారా వెలుగుతున్న తాగు నీరు ఎక్కడా కలుషితం కాకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగు నీటి పైపు లైన్లు మురుగు నీటి కాలువల గుండా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ధ్రువీకరించాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని, అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

**వడ దెబ్బపై ప్రజల్లో అవగాహన అవసరం**

వడ దెబ్బపై ప్రజల్లో అవగాహన అవసరమని, ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. వడ దెబ్బకు గురి కాకూడదని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాలని చెప్పారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసర పనులు ఉంటే మినహా ఎవరు బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. అత్యవసర పనులకు బయటకు వస్తే గొడుగు ఉపయోగించాలని, వదులు దుస్తులు ధరించాలని, తగినంత నీటిని తాగాలని సూచించారు. చిన్నారులు, వయసు మీరినవారు బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు చూడాలని చెప్పారు. డీ హైడ్రేషన్ కు గురికాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**నీడను కల్పించాలి**

ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహన చోదకులు కొంత సేపు నిలువ వలసి ఉంటుందని, వారికి నీడను కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ వేతనదారులు, భవన నిర్మాణ కార్మికులు తీవ్రమైన ఎండలో పని చేయకుండా తగిన పర్యవేక్షణ చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ, కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని, మజ్జిగ వంటి ఏర్పాట్లు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. ఎస్. కె. ఖాజావలి, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతి బసు, జిల్లా విద్యా శాఖ అధికారి డా. షేక్ సలీం భాషా, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, జిల్లా పౌర సరఫరాల అధికారి పి. కోమలి పద్మ, డి. ఆర్. డి. ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి. విజయ లక్ష్మి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీ. ఇ. ఓ సి. హెచ్. కృష్ణ, కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ. గాయత్రి దేవి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. శంకర్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం. పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి బి. వి. నాగ సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం చందనోత్సవంలో బీజేపీ మాధవ్ ప్రత్యేక పూజలు



**విశాఖపట్నం(జర్నలిస్ట్ ఫైల్):** సింహాచలంలోని ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి వార్షిక చందనోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు సాదర స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పీవీఎన్ మాధవ్, రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు.

చందనోత్సవం అనేది భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే మహోత్సవమని పేర్కొన్న ఆయన, ఈ పవిత్ర సందర్భంగా ప్రజలందరికీ శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి చందనోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఉద్యోగుల రిజర్వేషన్ల అమలులో లోపాలను సరిచేయాలి



**తాడేపల్లి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రవ్యాప్తంగా పౌర గ్రంథాలయ శాఖలోని వివిధ జిల్లా గ్రంథాలయ సంస్థలలో ఉద్యోగుల పదోన్నతులలో రిజర్వేషన్ల అమలులోని లోపాలు, అవకతవకలను సరిచేయాలని ఎస్సీ,ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు కోరారు. ఈ మేరకు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ సంచాలకులు ఏ కృష్ణమోహన్ ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ వివిధ జిల్లా గ్రంథాలయ సంస్థలలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు చెందాల్సిన పదోన్నతులను రోస్టర్ పాయింట్ల నిబంధనలకు విరుద్ధంగా వేరే వర్గాలకు ఇచ్చినట్లు పలు ఆధారాలు ఉన్నాయన్నారు. పదోన్నతులలో రోస్టర్ పాయింట్లు అమలులో అనేక అవకతవకలు జరిగాయని, దీనివల్ల చాలా సంవత్సరాలు గా సీనియర్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్ హాక్ పదోన్నతుల పేరుతో 13 సంవత్సరాల నుండి నిబంధనలకు విరుద్ధంగా గ్రేడ్ 2 లైబ్రేరియన్ లుగా కొందరు ఉద్యోగులు కొనసాగుతున్నారని, వీటికి కోర్టుల్లో కేసుల పెండింగ్ సాకులుగా చూపిస్తూ ఖాళీలు లేకపోవడంతో ఉద్యోగులకు పదోన్నతులు రాకుండా చేస్తున్నారని తెలిపారు. రోస్టర్ నిబంధనలకు అనుగుణంగా రిజర్వేషన్ల అమలులో లోపాలను సరిచేసి అ-ర్హతలు ఉన్న ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులను కల్పించాలని కోరారు. ఆడిక్వెసి ప్రకారం ఉద్యోగులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. సురేష్ బాబు వినతులకు డైరెక్టర్ కృష్ణ మోహన్ సానుకూలంగా స్పందించి పూర్తి విచారణ చేసి వీలైనంత త్వరగా ఉద్యోగులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావును సురేష్ బాబు మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు.

# జనతా వారధిలో ప్రజా సమస్యలపై బీజేపీ పోరు



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** బీజేవైఎం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనతా వారధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వితంతు పింఛన్లు, వృద్ధాప్య పింఛన్లు, ఇంటి స్థలాల కేటాయింపు వంటి పలు ప్రజా సమస్యలపై బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుదారులు, సాధారణ ప్రజల సమస్యలను తెలుసుకుని వారి ఫిర్యాదులను నమోదు చేసి సంబంధిత అధికారులకు అర్జీలు అందజేశారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గణేష్, గోవిందుతో కలిసి జిల్లా వ్యాప్తంగా నిర్వీర్యంగా ఉన్న ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ యూనిట్లపై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్య భద్రత కోసం ఈ యూనిట్లను వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అధికార యంత్రాంగం వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా ఉపాధ్యక్షురాలు జ్యోతిర్మయి, ప్రధాన కార్యదర్శులు సాయి, చాణక్య, కార్యదర్శి సంజయ్, కోశాధికారి గాయత్రి, మండల అధ్యక్షులు చైతన్య, నాగదుర్గ, శ్రీను, కార్యకర్తలు కార్తీక్, యశ్విని, హర్షిత్, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రై సైకిల్ లు పంపిణీ చేసిన కలెక్టర్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ ఉపకరణాలను, ట్రై సైకిల్, వీల్ చైర్ లను పంపిణీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) నిర్వహిస్తున్న ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరం ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతులు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గురికి వీల్ చైర్ లు, ముగ్గురికి ట్రై సైకిల్ లను, ఇద్దరికీ వినికిడి ఉపకరణాలను పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు ఎన్.వెంకటరవణప్ప తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు : మంత్రి సవిత

- చంద్రబాబు విజనరీ నాయకత్వంతో దేశంలోనే అగ్రగామిగా ఏపీ
- సుదీర్ఘ రాజకీయ జీవితంలో అవినీతి మచ్చ లేని నాయకుడు చంద్రబాబు
- సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్ తో ఏపీకి పెట్టుబడుల వెల్లువ
- రాయలసీమ అభివృద్ధి చంద్రన్న వల్లే...
- వైసీపీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు
- వైసీపీ బ్యాచ్ లా అవినీతి, అక్రమాలకు పాల్పడలేదు
- జగన్ చాప్టర్ అల్రెడీ క్లోజ్
- మళ్లీ మళ్లీ చంద్రబాబే సీఎం.. ఇదే ప్రజల ఆకాంక్ష : మంత్రి సవిత



**పెనుకొండ(జర్నలిస్ట్ ఫైల్) :** సీఎం చంద్రబాబునాయుడితోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని, తన విజనరీ నాయకత్వంతో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపుతున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. 76 ఏళ్ల నవ యువకుడిలా ఏపీ అభివృద్ధికి ఆయన రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు అంటేనే నిజాయితీకి, నిబద్ధతకు నిలువుటద్దమన్నారు. సీఎం చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలు శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గ కేంద్రంలో సోమవారం మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కియా పరిశ్రమ ఎదుట 76 కేజీల కేక్ ను కట్ చేశారు. అంతకుముందు పెద్ద చెరువు కట్ట ఆంజనేయస్వామి దేవాలయం ఎదుట 76 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, సీఎం చంద్రబాబుకు పెనుకొండ నియోజక వర్గ ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్ననాటి నుంచే సామాజిక సేవల పట్ల ఆసక్తి ఉండే చంద్రబాబునాయుడు రాజకీయ ప్రవేశం చేశారన్నారు. 1978లో చంద్రగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారని, తన 28వ ఏటే ఆనాటి ముఖ్యమంత్రి అంజయ్య మంత్రి వర్గంలో సాంకేతిక విద్య, సినిమాటోగ్రఫీ మంత్రిగా తనదైన ముద్ర వేశారన్నారు. అన్న ఎన్టీఆర్ టీడీపీని ప్రారంభిస్తే, క్షేత్రస్థాయిలోకి పార్టీని తీసుకెళ్లి బలోపేతం చేసిన ఘనంగా సీఎం చంద్రబాబుదేనన్నారు. నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. సీఎం చంద్రబాబు అంటేనే నీతి నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరన్నారు. సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్ తోనే ఏపీకి అత్యధిక పెట్టుబడులు, భారీ పరిశ్రమలు తరలొస్తున్నాయన్నారు. పెనుకొండలో అంతర్జాతీయ పరిశ్రమ కియా ను స్థాపించి, లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తూ, ఏపీని నెంబర్ వన్ తీర్చిదిద్దుతున్నారన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో సీఎం చంద్రబాబుదే ప్రధాన పాత్ర అని అన్నారు. ఒకవైపు రాయలసీమను సస్య శ్యామలం చేస్తూనే పారిశ్రామిక హబ్ గా, హార్టీకల్చర్ హబ్ గా, డ్రోన్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో పనిచేయడం, ఆయన క్యాబినెట్ లో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం తన పూర్వ సుకృత మన్నారు.

**వైసీపీ బెదిరింపులకు భయపడం :** జగన్, వైసీపీ బ్యాచ్ బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టం చేశారు. వాళ్లలాగ దోచుకోవడం, దాచుకోవడం, నేరాలకు పాల్పడడం తమకు చేతకాదన్నారు. తామెనాడూ అవినీతికి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. సీఎం చంద్రబాబు చూపిన మార్గంలో క్రమశిక్షణతో పయనిస్తూ, ప్రజాసేవకు అంకితమయ్యామన్నారు. జగన్ కు, వైసీపీ బ్యాచ్ కు బెదిరింపులకు పాల్పడడం అలవాటుగా మారిందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలను, కాంట్రాక్టర్లను, అధికారులను, చివరికి ప్రజలను కూడా బెదిరిస్తూ, రాజకీయాలు చేస్తున్నారన్నారు. వారి బెదిరింపులకు ఎవరూ భయపడే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**జగన్ చాప్టర్ క్లోజ్... మళ్లీ మళ్లీ చంద్రబాబే సీఎం... :** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ అసమర్థ పాలనను చూసి, ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టిస్తూ, ఉపాధి కల్పిస్తూ సీఎం చంద్రబాబునాయుడు ఏపీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఎన్నికల హామీలను నెరవేరుస్తూ, సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రంతో పాటు తమ భవిష్యత్తు కూడా బాగుంటుందని ప్రజల అభిప్రాయమన్నారు. సీఎం చంద్రబాబునే మళ్లీ మళ్లీ సీఎంగా చేసుకుందామని ప్రజలు డిసైడయ్యారన్నారు. మరోసారి వైసీపీ అధికారంలోకి రావడం కల్ల అని మంత్రి సవిత స్పష్టం చేశారు.

**ఘనంగా చంద్రన్న జన్మదిన వేడుకలు :** అంతకుముందు పెనుకొండ నియోజక వర్గంలో సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పెద్ద చెరువు కట్ట ఆంజనేయస్వామి దేవాలయం ఎదుట 76 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలనలో ఒడిదుడుకులు ఎదుర్కొనేలా సీఎం చంద్రబాబుకు శక్తినివ్వాలంటూ ఆంజనేయస్వామిని మంత్రి సవిత కోరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా కియా పరిశ్రమ వరకు వెళ్లారు. అక్కడ 76 కేజీల భారీ కేక్ ను కూటమి నాయకులు, కార్యకర్తలతో మంత్రి సవిత కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ ద్రోహంపై ఎన్డీఏ నిరసన కార్యక్రమాలు

- మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్‌పై బీజేపీ ఆగ్రహం



**విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్) :** మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి ఏదో గొప్ప విజయం సాధించినట్టుగా కాంగ్రెస్ పార్టీతో పాటు దాని మిత్రపక్షాలు జబ్బలు చరుచుకుంటున్నాయని ఏపీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు విమర్శించారు. సోమవారం విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

దేశ అభివృద్ధి చెందాలంటే మహిళలను సమాన భాగస్వాములుగా చేయాల్సిన అవసరం ఉందని, అదే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పనిచేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారతకు సంబంధించిన బిల్లును కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలు కలిసి అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు.

రాజీవ్ గాంధీ హయాంలో షబానా కేసులో భరణం అంశంపై ప్రత్యేక చట్టం తీసుకువచ్చారని గుర్తుచేశారు.

అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లును సోనియా గాంధీ రాజ్యసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందించినప్పటికీ, లోక్‌సభలో ప్రవేశపెట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా కాంగ్రెస్ శిఖండి పాత్ర పోషించిందని ఆరోపించారు.

డీలిమిటేషన్ జనాభా నిష్పత్తి ఆధారంగా జరగకూడదని స్పష్టం చేసిన ఆయన, అన్ని అడ్డంకులను దాటి మహిళా రిజర్వేషన్ బిల్లును మరోసారి తీసుకువస్తామని తెలిపారు.

ఈ నెల 24న విజయవాడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రి కందుల దుర్గేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.

అదే రోజు రాజమండ్రిలో ఎంపీ దగ్గుబాటి పురంధీశ్వరీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టనున్నట్లు వెల్లడించారు.

25న తిరుపతిలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ నిరసనలో పాల్గొంటారని, అదే రోజు కర్నూలులో కూడా నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ పాత్రికేయుల సమావేశంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం పాల్గొన్నారు.

# మే 6న ధర్నాకు వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ పిలుపు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం మే 6వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్టు వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేశవరపు జాలి రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ జంషీద్ ప్రకటించారు. ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి క్యాంప్ కార్యాలయంలో అధికారికంగా ధర్నా నోటీసు అందజేశారు.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయకపోవడం, మధ్యంతర భృతిని ప్రకటించకపోవడం, నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉంచడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ లోకం అనేక వినతులు, నిరసనలు తెలిపినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడం దారుణమని మండిపడ్డారు. పీఆర్సీ నియామకం, కనీసం 30 శాతం మధ్యంతర భృతి ప్రకటన, సీపీఎస్ రద్దు, ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు, సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న వారిని విద్యాశాఖలో విలీనం చేస్తూ మినిమం టైం స్కేల్ అమలు, గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత మరియు వేతనాల పెంపు, మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ అకౌంట్ల ఏర్పాటు, మున్సిపాలిటీలలోని సీనియర్ ప్రధానోపాధ్యాయులకు అర్బన్ ఎంఈఓ పోస్టుల కేటాయింపు తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహిస్తున్నట్టు నాయకులు వెల్లడించారు. మే 6వ తేదీన జరగబోయే ధర్నా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఉపాధ్యాయులు పాల్గొని తమ ఐక్యతను చాటాలని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# జీవితంలో గురువు పాత్ర కీలకం

- ఇక్బాల్ మాస్టర్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** జీవితంలో ఉన్నత మార్గంలో పయనించేందుకు గురువు పాత్ర ఎంతో కీలకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుడంపాడు పాఠశాల టీచర్ గా ఇక్బాల్ ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం స్థానిక పొన్నూరు రోడ్డులోని ఎం కన్వెన్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడు రిటైర్ అవడం అంటే కేవలం ఉద్యోగం ముగియడం కాదని, ఎంతో అనుభవం దూరమవ్వడమేనని చెప్పారు. గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు కాదని, జీవితానికి గమ్యం నేర్పే మార్గదర్శి అని, అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన దీపాన్ని వెలిగించే మహనీయులని కొనియాడారు. పాఠ్యపుస్తకాల్లో ఉన్న విషయాలను మాత్రమే కాదని, మన జీవితం ఎలా నిలబడాలో, ఎలా ఆలోచించాలో, ఎలా మంచి మనుషులుగా మారాలో నేర్పిస్తారని తెలిపారు. ఎన్నిసంవత్సరాలు గడిచినా, మన గురువు తరగతి గది జ్ఞాపకాలు మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు. పరీక్షల ముందు ఇచ్చిన ప్రోత్సాహం, తప్పులు చేసినప్పుడు చూపిన సహనం, విజయాన్ని సాధించినప్పుడు ఇచ్చిన అభినందనలు గురువు మన ఉన్నతికి వేసే పునాదులని అన్నారు. ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఇక్బాల్ మాస్టర్ శేష జీవితం సంతోషంగా సాగాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.

# బీజేపీ జనతా వారధి కార్యక్రమం



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు కలెక్టరేట్‌లో జనతా వారధి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సమస్యలు, చెరువుల ఆక్రమణ, భూ ఆక్రమణ ఫిర్యాదులకు సంబంధించిన అనేక దరఖాస్తులు కలెక్టర్‌కు సమర్పించారు. అంతేకాకుండా నగరంలో పొడి చెత్త, తడి చెత్త డంపింగ్ యార్డుల పనితీరు సక్రమంగా లేకపోవడంతో వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని తీవ్రంగా పేర్కొంటూ కలెక్టర్‌కు ప్రత్యేక మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనతా వారధి కన్వీనర్ షేక్ సాంబశివరావు, కో కన్వీనర్ మార్తా నరేంద్ర, కత్తి మేరీ సరోజినీ, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నాయక్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రహం, గుంటూరు ఈస్ట్ 7వ మండల అధ్యక్షుడు మల్లాల లక్ష్మణ్ గౌడ్, గోపి సాంబశివరావుతో పాటుం బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు జన్మదినోత్సవం...మంత్రి మండిపల్లి ఆధ్వర్యంలో భారీ అన్నదానం

**రాయచోటి (జర్నలిస్ట్ ఫైల్) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం రాయచోటిలోని అన్న క్యాంటీన్‌లో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించబడింది.

అన్న క్యాంటీన్ వద్ద వేలాది మంది ప్రజలకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలతో మమేకమై స్వయంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాయచోటి ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికి పండ్లు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ప్రజా సేవే లక్ష్యంగా అవిరామంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీర్ఘాయుష్షుతో రాష్ట్రానికి మరింత కాలం సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.

# అట్టహాసంగా ప్రారంభమైన మంగళగిరి వాలీబాల్ లీగ్-4 పోటీలు

- ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, చంద్రబాబు పుట్టినరోజు కేక్ కట్ చేసి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన కోమటి జయరాం, డూండి రాకేష్ మరియు స్థానిక నేతలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్బంగా నారా లోకేష్ సహకారంతో ఏప్రిల్ 20 నుంచి మే 5వ తేదీ వరకు వాలీబాల్ టోర్నమెంట్



**మంగళగిరి టౌన్, (జర్నలిస్ట్ ఫైల్ ):** నియోజకవర్గ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్, వాలీబాల్ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ అన్నారు. నారా లోకేష్ సహకారంతో మంగళగిరి వాలీబాల్ లీగ్-4 పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. తాడేపల్లి బైపాస్ లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు, చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, సరదాగా వాలీబాల్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వాలీ బాల్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని కలిగి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని కోరుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ 64 జట్ల క్రీడాకారులు తాడేపల్లి నారా లోకేశ్ క్రీడాప్రాంగణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహించే పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.

పోటీలలో గెలుపొందిన విజేతలకు నారా లోకేష్ స్ఫూర్తితో ప్రథమ బహుమతి కింద లక్షన్నర రూపాయలను అరవపల్లి శ్రీనివాసరావు, ద్వితీయ బహుమతి కింద లక్ష రూపాయలు కోగంటి ప్రసాద్ తృతీయ బహుమతి కింద 50 వేలు నగదును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు ల సహకారంతో నగదు బహుమతులు అందించనున్నారని తెలిపారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి హాజరైన రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గం లో యువకులలో క్రీడా స్ఫూర్తి ని పెంపోందించడమే మంత్రి నారా లోకేష్ గారి లక్ష్యం గా గత 5 సంవత్సరాలనుండి క్రీడలను ప్రోత్సాహిస్తూ క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ ఇలా టోర్నమెంట్ లను నిర్వహిస్తున్నారని , ఆనాడు అధికారం లేక పోయినా సొంత నిధులతో 29 సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని , కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఘనత నారా లోకేష్, కూటమి ప్రభుత్వానిదని,లోకేష్ గారి నియోజకవర్గం లో యువత లో స్ఫూర్తి ని నింపే ఇలాంటి కార్యక్రమం లో పాల్గొనడం అదృష్టం గా భావిస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈవెంట్ స్పాన్సర్లుగా ఎస్ఎస్సీఐపిఎల్( శ్రీ శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్),తెనాలి డబల్ హార్స్ గ్రూప్,సిగ్నేచర్ డైన్,మంగళాద్రి డెవలపర్స్,సెలారా ఫైన్ జ్యూవెలరీ,మాన్విక్ హ్యాండీక్రాఫ్ట్స్, వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం నిరాంతరయంగా అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467